మనం
హైదరాబాద్
రంగారెడ్డి | మేడ్చల్
మంగళవారం | 16 | డిసెంబర్ | 2025 పేజీలు: 14







# అభ్యంతరాల వెల్లువ




-కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల సమావేశం
-మేయర్, బల్దియా బాస్‌కు వినతులు
-బీఆర్ఎస్ సైతం అభ్యంతరం వ్యక్తం
-నేడు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం




భాగ్యనగరం బ్యూరో, మనం న్యూస్: డివిజన్ల పునర్విభజనపై అన్ని రాజకీయ పార్టీలతో పాటు ప్రజలు తీవ్రంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే 1500 వరకు అభ్యంతరాలు వచ్చాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా డివిజన్లన విభజిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున అభ్యంతరాలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ఎక్స్‌అఫీషియో సభ్యులు మేయర్ విజయలక్ష్మి.. బల్దియా బాస్ కర్ణన్‌ను కలిసి డివిజన్ల విభజనపై తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు, సలహాలు, సూచనలు చేయడం జరిగింది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ సైతం ఎక్స్‌అఫీషియో సభ్యులతో పాటు కార్పొరేటర్లు బల్దియా బాస్‌ను కలిసి డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయంగా చేపట్టడం జరిగిందని ఆరోపించారు. కాగా మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో అభ్యంతరాలపై ఎటువంటి చర్చ జరుగుతుంది? ఏ మేరకు నిర్ణయాలు తీసుకుంటారు? అనేది హాట్ టాపిక్‌గా మారింది.

150 నుంచి 300 వరకు పెరిగిన బల్దియా డివిజన్లపై ప్రజలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా మండిపడుతున్నాయి. అశాస్త్రీయంగా వార్డుల విభజన జరిగిందని ఆగ్రహం

-మిగతా 2లో

## కబ్జాలు అడ్డుకోవాలి

-హైడ్రాకు ఫిర్యాదులు




2

## స్పందించి పరిష్కరించాలి

2



## బల్దియాలో ఫిర్యాదులు...



2

## ఎస్పీ సంతకం



2

## 100 డేస్

-ఇంటింటా ఇంకుడు గుంత

మాదాపూర్, మనం న్యూస్: ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు అవసరం.. 300 గజాల పైన ఉన్న ప్రతి ప్రాంగణంలో ఇంకుడు గుంత తప్పనిసరి నిర్మాణం చేసుకోవాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. జలమండలి ఇంకుడు గుంతల ప్రాధాన్యం, వాటి నిర్మాణ ఆవశ్యకత ప్రజలకు తెలపడానికి.. జలమండలి 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను రూపొందించిందని చెప్పారు. ఓఆర్ఆర్ వరకు భూగర్భ జలాలను పెంచే లక్ష్యంగా.. ఇంటికో ఇంకుడు గుంత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ నేపథ్యంలోనే సోమవారం అధికారులతో కలిసి ఆయన మాదాపూర్‌లో పర్యటించారు. కాకతీయ హిల్స్ ప్రాంతంలో ఉన్న 15 ఫ్లాట్ల ఓ అపార్ట్మెంట్ వాసులు ఇంజక్షన్ బోర్‌వెల్‌తో నీటి సమస్య లేకుండా చేసిన తీరు ప్రశంసనీయమని అన్నారు. మరోమారు జలమండలి 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను రూపొందించిందని.. జలమండలి భూగర్భజలాల పెంపు కోసం ఇంకుడు గుంతల కార్యక్రమంలో ప్రతి నివాస సముదాయలు తమ కర్తవ్యంగా భావించి భాగస్వామ్యం అవసరమని అశోక్‌రెడ్డి సూచించారు.





# కబ్జాలు అడ్డుకోవాలి

## -హైడ్రాకు ఫిర్యాదులు

రాణీగంజ్, మనం న్యూస్: చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములు, పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడాలని పలువురు హైడ్రాలో ఫిర్యాదు చేయడం జరిగింది. చెరువులు, నాలాలను పరిరక్షించి అనుసంధానం చేయాలని.. అప్పుడే వరదలు లేని నగరం చూడగలమని.. అందుకే చెరువులు, పార్కులను కూడా చేపట్టాలని పలువురు కోరారు. లే ఔట్లలో ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను పార్కులుగా అభివృద్ధి చేసి ప్రాణవాయువును అందించాలని పలువురు హైడ్రా ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. నిజాంపేట్‌లోని తుర్కచెరువు కింద ఉన్న ప్రభుత్వ స్థలాలకు కంచెవేసి పార్కులుగా తీర్చిదిద్దాలని కోరారు. మేడ్చల్ జిల్లా కాప్రా మండలం చిన్న చెర్లపల్లిలోని వెంకట్‌రెడ్డి కాలనీలో పార్కు స్థలం కబ్జాకు గురి అవుతోందని వెంటనే హైడ్రా జోక్యం చేసుకోవాలని కోరారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 46 ఫిర్యాదులందాయి. ఈ ఫిర్యాదులను హైడ్రా బాస్ రంగనాథ్ పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.



# స్పందించి పరిష్కరించాలి

లక్డీకాపూల్, మనం న్యూస్: ప్రజలు ప్రజావాణిలో అందచేసిన ఆర్జీలపై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్  కదిరవన్ పలని అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారితో కలిసి ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.



# బల్దియాలో ఫిర్యాదులు

ట్యాంక్‌బండ్, మనం న్యూస్: బల్దియా నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 179 ఆర్జీలు అందాయి. ఈ మేరకు బల్దియా ప్రధాన కార్యాలయంతో పాటు జోన్‌ల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయడం జరిగింది. ప్రధాన కార్యాలయంలో 47 విన్నపాలు, ఫిర్యాదులు.. ఆరు జోనల్ కార్యాలయాల్లో మొత్తం 132 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రఘు ప్రసాద్, సుభద్రాదేవి, సత్యనారాయణ, సీఈ రత్నాకర్, హౌసింగ్ సీఈ నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.

# అభ్యంతరాల వెల్లువ



మొదటి పేజీ తరువాయి

...్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, బల్దియా బాస్ కర్ణన్‌లతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరెకపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్లతో కలిసి కార్పొరేటర్లు విడి విడిగా కలిశారు. జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై మేయర్, కమిషనర్‌లతో చర్చించారు. తమ డివిజన్‌ల పునర్విభజనకు సంబంధించి ఫిర్యాదులను తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ... డివిజన్ల పునర్విభజనపై అభిప్రాయాలు, సూచనలు, సలహాలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను సభ్యులు తెలిపేందుకు మంగళవారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న జెనరల్ బాడీ మీటింగ్‌లో మాట్లాడే అవకాశం ఇస్తామన్నారు. మీటింగ్‌లో సభ్యులు ఇచ్చే ఇన్‌పుట్‌లను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ... డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఏ ప్రాతిపదికన డివిజన్ల పునర్విభజన చేశారో చెప్పాలని కోరామన్నారు.

### బీఆర్ఎస్ అభ్యంతరం...

డివిజన్‌ల ఏర్పాటులో జరిగిన తప్పిదాలపై తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, సురభి వాణిదేవి, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్‌లతో కలిసి బల్దియా కార్యాలయంలో కర్ణన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... స్పష్టమైన విధానం లేకుండా డీ లిమిటేషన్ పేరుతో బల్దియాలో డివిజన్‌లను ఇష్టమొచ్చినట్లుగా ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.డివిజన్ ఏర్పాటు మొత్తం గందరగోళంగా ఉందని ఆయన కమిషనర్‌కు వివరించారు. కార్పొరేటర్‌ల అభిప్రాయాలు,




సూచనలను తెలుసుకోవడానికే మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ వివరించారు. అనంతరం శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. హడ్రీబడ్రీగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లను బల్దియాలో విలీనం చేసి 150 ఉన్న డివిజన్‌లను 300కు పెంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. రాజకీయ పార్టీలను, ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా, ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఆఫీసులలో కూర్చొని వారికి తోచినట్లు డివిజన్ లను ఏర్పాటు చేశారని మండిపడ్డారు. డివిజన్‌ల సరిహద్దులలో కూడా పారదర్శకత లేదన్నారు. మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై గట్టిగా మాట్లాడతామని చెప్పారు. ఇప్పుడున్న 150 డివిజన్లకు సరియైన అధికారులు, మ్యాన్ పవర్ లేని పరిస్థితుల్లో నూతనంగా మరో 150 డివిజన్‌లను ఏ విధంగా పెంచారని ప్రశ్నించారు. కార్పొరేటర్లకు డివిజన్‌కు రూ.2 కోట్ల చొప్పున నిధులు ఇస్తామని చెప్పి హడావిడి చేసి ఇంచార్జి మంత్రులకు అప్పగించడం ఎంత వరకు సబబు అన్నారు. నగరంలోని వివిధ సందర్భాల్లో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలలో కూడా కేవలం తమ పార్టీకి చెందినవి మాత్రమే తొలగిస్తున్నారని అన్నారు. తొలగిస్తే అన్ని ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్‌లో ఈ అంశంపై కూడా నిలదీస్తామని హెచ్చరించారు. కమిషనర్ దృష్టికి కూడా ఈ విషయాలను తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు.

### విభజన అశాస్త్రీయం...

విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. ప్రజాపాలన అంటూ సొల్లుమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇష్టానుసారంగా వార్డులను పెంచారని అన్నారు. జీహెచ్‌ఎంసీలో కాంగ్రెస్‌కు పట్టులేకపోవడంతో బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టాలనే ప్రయత్నం చేస్తుందని దాసోజు శ్రవన్ విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా వెళ్లకపోతే జీహెచ్‌ఎంసీ వార్డుల విభజనపై కోర్టుకెళ్తామని హెచ్చరించారు. రూల్స్‌కు అనుకూలంగా విభజన ఉండాలని.. తమ అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ... గతంలో మేడ్చల్ మొత్తం రూరల్‌గా ఉండేదని.. అనేక మంది ఉన్న పాలనను 16 మందికి కుదించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 7 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లు ఉంటే కేవలం 16 కార్పొరేటర్లను చేశారని తెలిపారు.

### నేడు కౌన్సిల్ సమావేశం...

జీహెచ్‌ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్‌పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు. వార్డుల పునర్విభజనపై జీహెచ్‌ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం ఎలా జరగనుంది? అనేది ఉత్కంఠగా మారింది.

# ఎస్పీ సంతకం



రవీంద్రభారతి, మనం న్యూస్: భారతీయ సినీ సంగీత చరిత్రపై చెరగని సంతకం ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. భారతీయ 14 భాషల్లో... 40 వేలకు పైగా పాటలు పాడి, పాటకు ఎల్లలులేవని నిరూపించిన స్వర మాంత్రికుడు అని కొనియాడారు. ఈ మేరకు ది మ్యూజిక్ గ్రూప్ హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడితో కలిసి సోమవారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ...  సంగీత ప్రపంచంలో రారాజుగా... పాటల పల్లకిలో నెలరాజుగా... అమర గాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం మనందరి గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు. కేవలం గాయకుడిగా మాత్రమే కాదు... నటుడిగా, సంగీత దర్శకుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా మనల్ని అలరించారన్నారు. తెరపై కనిపించే నటులే పాడుతున్నారా అని అనిపించేలా పాడటం ఆయనకు మాత్రమే సాధ్యమయ్యిందన్నారు. కళలను ప్రోత్సహించేందుకు, కళాకారులను గౌరవించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ హర్యాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, డా.కేఐ వరప్రసాదరెడ్డి, ఎస్పీ చరణ్, శుభలేఖ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు డివిజన్‌ను ఏర్పాటు చేయాలి

**మేడ్చల్ కలెక్టరేట్, జీహెచ్ఎంసీ,మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ ఆఫీస్‌లో వినతి పత్రం అందజేత**

మేడ్చల్, డిసెంబర్ 15 ( మనం జిల్లా ప్రతినిధి): మున్సిపాలిటీని రెండుగా విభజించి జీహెచ్ఎంసిలో కిష్టాపూర్ పేరుతో ఏర్పాటు చేసిన డివిజన్ ను మార్చి పూడూరు పేరుతో ఏర్పాటు చేయాలని పూడూరు గ్రామస్తులు కోరుతున్నారు.ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి,జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం,మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కిష్టాపూర్ వార్డును ఏర్పాటు చేస్తున్నట్లుగా గెజిట్ విడుదల చేయడం సరికాదన్నారు.




**వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియ**

సరిగా లేదని జీహెచ్ఎంసీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వార్డుల విభజన చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.మేడ్చల్ మున్సిపాలిటీకి అనుబంధ గ్రామంగా కొనసాగిన కిష్టాపూర్ ను డివిజన్ వార్డుగా ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తున్న మన్నారు.పూడూరు,కిష్టాపూర్ కన్నా విస్తీర్ణంలో పెద్ద గ్రామమని 3500ఎకరాల రెవెన్యూ భూముల ఉన్నాయన్నారు.అంతేకాకుండా 4200మంది ఓటర్లు ఉన్నారన్నారు.దీంతోపాటుగా 14గ్రాములకు కేంద్రంగా ఆదర్శ రైతు సేవా సహకార సంఘం కొనసాగుతుందని గుర్తుచేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పల్లె దవాఖాన,వెటర్నరీ ఆసుపత్రి,పోస్ట్ ఆఫీస్,గ్రంథాలయంతోపాటు అద్భుతమైన వార్డు కార్యాలయం ఉందన్నారు.అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పూడూరును డివిజన్ వార్డుగా ప్రభుత్వము,జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు.గ్రామంలో మౌలిక సదుపాయాలైన సెంట్రల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్ట్రీట్ లైట్స్,ఇంటింటికీ గ్యాస్ పైపు లైన్ సరఫరా సౌకర్యం అద్భుతంగా ఉన్నాయన్నారు.వినతి పత్రం అందజేసిన వారిలో సొసైటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగరేణి పోచయ్య,సొసైటీ మాజీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు తుపాకుల కృష్ణ,నాయకులు పుట్నాల నర్సింహులు ఉన్నారు.





## నగర విస్తరణను పునః పరిశీలన చేయాలి

**-సామజిక వేత్త, పంగ ప్రణయ్ కుమార్..**

మేడిపల్లి మనం న్యూస్ డిసెంబరు 15: జీహెచ్ఎంసీ నగర విస్తరణను పునః పరిశీలన చేయాలని సామజిక వేత్త పంగ ప్రణయ్ కుమార్ అన్నారు. సోమవారం పీర్జాదిగూడ సర్కిల్ కార్యాలయం లో డివిజన్లు పెంచాలని , హద్దుల సరిచేసి చేసి ప్రజల మౌలిక సదుపాయాలకు, ప్రాంత అభివృద్ధికి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ జీహెచ్ఎంసీ విస్తరణపై విడుదలైన డ్రాఫ్ట్ గెజిట్ ని జీహెచ్ఎంసీ విస్తరణ ప్రక్రియలో భాగంగా వార్డుల పునర్విభజన స్థానిక ప్రజల ఆకాంక్షలకు అవసరాలకు అనుగుణంగా మళ్ళీ పునరః పరిశీలించాలన్నారు. హైదరాబాద్ విస్తరణ, అభివృద్ధి ఇవి పరిపాలనా కేంద్రీకరణతోనే సాధ్యమయ్యాయని, వార్డులు ఎక్కువగా ఉండి నాలుగు విభాగాలుగా నగరాన్ని విభజన చెయ్యకపోతే స్థానిక ప్రతినిధ్యం తగ్గిపోతుందని, అభివృద్ధి పనులు నెమ్మదిస్తాయని, రాబోయేరోజుల్లో జనాభా పెరుగుదల నిర్వహణ కష్టతరం అవుతుందని, మౌలిక సదుపాయాల ప్రణాళికలు కూడా దెబ్బతింటాయని జీహెచ్ఎంసీ ను ఈస్ట్ వెస్ట్ నార్త్ సౌత్ నాలుగు వేర్వేరు కార్పొరేషన్లుగా విభజించాలని అన్నారు. ప్రజా అవసరాలు, భవిష్యత్ అభివృద్ధి, నగర విస్తరణ ఆధారంగా రీడిజైన్ చేయాలని, అలాగే పీర్జాదిగూడ సర్కిల్ లో ఉన్న డివిజన్లు మేడిపల్లి , పీర్జాదిగూడ తో పాటు అదనంగా ఇంకో డివిజన్ ఏర్పాటు చేసి డివిజన్ల సరిహద్దులు సరిచేసి ప్రజల మౌలిక సదుపాయాలకు అభివృద్ధికి ఆటంకం కలగకుండా చూడాలని డ్రాఫ్ట్ గెజిట్ను వెంటనే పునఃపరిశీలించాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బండారి సాయి , సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలపై పని భారం తగ్గించాలి

**ఆశాలపై వేధింపులు ఆపాలి**
**ఆశాలతో పెట్టి చాకిరి చేయించకూడదు**
**బాలానగర్ పీఎస్సీలోని 7 గురు ఆశలకు జీతం ఇవ్వాలి**
**దుర్భాషలాడిన అధికారులపై చర్యలు చర్యలు తీసుకోవాలి**

మేడ్చల్, డిసెంబర్ 15 ( మనం జిల్లా ప్రతినిధి): తెలంగాణ ఆశా వర్కర్స్ పై పని భారం తగ్గించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్, సి ఐ టి యూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కే. ఉన్నికృష్ణన్ అధ్యక్షత నిర్వహించారు. అనంతరం ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పనిచేస్తున్న ఆశా వర్కర్లను ఆన్లైన్ పేరు మీద దుర్భాషలాడుతూ మానసికంగా వేధిస్తున్నారని , అధికారులు ఈ చర్య ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే సమస్య పరిష్కరించాలని డి. ఎం అండ్ హెచ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని దానివల్లే ఈరోజు నుంచి ఐదు రోజులు పాటు కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించామని తెలిపారు. 22న సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలని యూనియన్ నిర్ణయించడం ఉన్నికృష్ణన్ పేర్కొన్నారు. సిఐటియు జిల్లా నాయకుడు ఎం .కిష్టప్ప మాట్లాడుతూ అధికారులు మహిళలను చూడకుండా వేధిస్తే సిఐటియు చూసి ఊరుకోరని ఎంత పోరాటం చేయాలో అంత పోరాటం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇస్తున్న వేతనాన్ని ఆపడానికి మెడికల్ ఆఫీసర్ కి ఎవరు ఇచ్చారు హక్కు అని ఆయన ప్రశ్నించారు.భారతదేశంలో పెట్టి చాకిరీ లేదు అని తెలుసుకోవాలని 30 రోజులు వచ్చిన తర్వాత జీతం ఇవ్వకుండా చేసే పద్ధతిని వెట్టిచాకిరి కాదా అని ప్రశ్నించారు బాలనగర్ మెడికల్ ఆఫీసర్ చేయిస్తే ఊరుకోమని తీవ్రంగా ఖండించారు. ఆన్లైన్ పని మీద ఫోను, నెట్ రీచార్జ్, ట్రైనింగ్ ఇవ్వకుండా పని చేయమంటే ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. డి ఎం అండ్ హెచ్ ఓ జోక్యం చేసుకోని ఈ సమస్యకి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు

ఈ ధర్నాలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం రేవతి కళ్యాణి జిల్లా కోశాధికారి రాధా నాయకులు లతా. జయప్రద. కవిత తో పాటు కీసర చర్లపల్లి మల్లాపూర్ఆశ వర్కర్స్ పాల్గొన్నారు



# ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్

**-డిసెంబర్ 20 వరకు నో ఫెనాల్టీ**

ట్యాంక్‌బండ్, మనం న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు 2026 సంవత్సరానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్సులను డిసెంబర్ 20, 2025 లోపు రెన్యువల్ చేసుకోవాలని బల్దియా కోరింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదలయ్యింది. నిర్ణయించిన గడువు లోపు రెన్యువల్ చేస్తే ఎటువంటి పెనాల్టీ ఉండదని తెలిపింది. పెనాల్టీ వివరాలు... డిసెంబర్ 20, 2025 లోపు ఫెనాల్టీ లేదు.. డిసెంబర్ 21, 2025 నుంచి ఫిబ్రవరి 19, 2026 వరకు 25 శాతం ఫెనాల్టీ.. ఫిబ్రవరి 20, 2026 తరువాత 50 శాతం పెనాల్టీ... వసూలు చేయడం జరుగుతుంది. చివరి నిమిషం రద్దీ, ఫెనాల్టీలు తప్పించుకోవాలంటే వ్యాపారులు ముందుగానే రీన్యువల్ పూర్తి చేసుకోవాలని బల్దియా సూచించింది.

# డీ లిమిటేషన్ లో జరిగిన తప్పిదాలను వెంటనే సరిచేయాలి

**బీఆర్ఎస్ నాయకులు**

సికింద్రాబాద్, 15డిసెంబర్ (మనం న్యూస్) జీహెచ్ఎంసి డీ లిమిటేషన్ లో జరిగిన తప్పిదాలను వెంటనే సరిచేయాలని బిఆర్ఎస్ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మోండా, బన్సీలాల్ పేట, రాంగోపాల్ పేట, బేగంపేట డివిజన్ లకు చెందిన కార్పొరేటర్ లు, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు,




నాయకులు సోమవారం సికింద్రాబాద్ లోని జీహెచ్ఎంసి కార్యాలయంలో బేగంపేట డీసీ డాకు నాయక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టిన డీ లిమిటేషన్ లో నూతన డివిజన్ ల ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న డివిజన్ ల సరిహద్దుల గుర్తింపు అంతా తప్పుల తడకగా, గందరగోళం గా ఉందని డీసీ కి వివరించారు. కొన్ని బస్తీలు, కాలనీలు రెండు మూడు డివిజన్ లలో విలీనం చేశారని, దీనివలన తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజల అభిప్రాయాల మేరకు డివిజన్ ల విభజన చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బన్సీలాల్ పేట కార్పొరేటర్ కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, పద్మారావు నగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, లక్ష్మీపతి, నాగులు, కిషోర్, ఏసూరి మహేష్, ఆంజనేయులు, ప్రేమ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ డివిజన్ల పునర్విభజన ప్రక్రియను అడ్డగోలుగా చేశారు

**ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**



సికింద్రాబాద్, 15డిసెంబర్ (మనం న్యూస్) జీహెచ్ఎంసి అధికార యంత్రాంగం తాజాగా నిర్వహించిన మున్సిపల్ డివిజన్ల పునర్విభజన ప్రక్రియ అడ్డగోలుగా ఉందని, అశాస్త్రీయంగా నిర్వహించిన ఈ ప్రక్రియను ఉపసంహరించుకొని పాత డివిజన్లను కొనసాగించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ డిమాండు చేశారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కొనసాగుతున్న ఐదు మున్సిపల్ డివిజన్లను ఎనిమిది డివిజన్లుగా పెంచారని, అయితే వివిధ డివిజన్లను వేర్వేరు శాసనసభ నియోజకవర్గాలు, పార్లమెంటు నియోజకవర్గాల పరిధుల్లోకి చేర్చడంతో పరిపాలన పరమైన ఇబ్బందులు, ప్రజల సమస్యల పరిష్కారంలో చిక్కులు తప్పవని పద్మారావు గౌడ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు ఏర్పాటు చేసిన కొత్త డివిజన్ల ప్రతిపాదనల పై తాము సమగ్రంగా పరిశీలించామని, కొత్త డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ లోప భూయిష్టంగా ఉందని విమర్శించారు. శాస్త్రీయ పద్ధతిలో జరపకుండా, కనీసం శాసనసభ్యులను సంప్రదించకుండా ప్రతిపాదనలు సిద్ధం చేయడం విడ్డూరంగా ఉందని పద్మారావు గౌడ్ విమర్శించారు. సితాఫల్ మండీ డివిజన్ లో డివిజన్ సరిహద్దులతో సంబంధం లేని మానికేశ్వరి నగర్ ను చేర్చి, కొత్తగా చిలకలగూడ డివిజన్ సృష్టించారని తెలిపారు. అదే విధంగా అడ్డగుట్ట, మెట్టుగూడ డివిజన్లకు సంబంధం లేని ప్రాంతాలను చేర్చారని తెలిపారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనే కాకుండా సనత్ నగర్, కంటోన్మెంట్, మల్కాజిగిరి, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధులలోకి సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన డివిజన్లను చేర్చడం విస్మయానికి గురిచేసిందన్నారు. అశాస్త్రీయ పద్ధతులలో ప్రజలకు అసౌకర్యం కలిగించేలా రూపొందించిన కొత్త డివిజన్లను ఉప సంహరించుకొని పాత డివిజన్లనే కొనసాగించాలని పద్మారావు గౌడ్ కోరారు.

## ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం

**ఏసీపీ శశాంక్ రెడ్డి**

సికింద్రాబాద్, 15డిసెంబర్ (మనం న్యూస్) వారం రోజుల కిందట తార్నాక డివిజన్లోని లాలాపేటలో రోడ్డు ప్రమాదం సంభవించి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన స్థలాన్ని చిలకలగూడ ఏసిపి శశాంక్ రెడ్డి, లాలాగూడ ఇన్స్పెక్టర్ రఘుబాబు, చిలకలగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగన్ రెడ్డి, జీహెచ్ఎంసి డీఈ మాధవి, ఏఈ వేణు తో కలిసి పరిశీలించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ఇసుకభావిలో యాక్సిడెంట్ జరిగిన విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఇకముందు ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవడానికి తగు సూచనలు చేయడం జరిగిందని ఏసీపీ శశాంక్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా రోడ్డు కనబడకుండా పెరిగిన చెట్ల కొమ్మలను కట్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించడం



జరిగిందన్నారు. అలాగే మౌలాలి బ్రిడ్జిపై నుంచి వేగంగా వచ్చే వాహనాలను కంట్రోల్ చేయడానికి స్పీడ్ బ్రేకర్స్ వేయడం, ప్రస్తుతం ఉన్న డివైడర్ ప్రమాదకరంగా ఉండడం వల్ల వాటిని తొలగించి కొత్తగా తగు రీతిలో డివైడర్ ను ఏర్పాటు చేసి వీధి దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ప్రమాదం జరిగిన స్థలంలో రోడ్డు పక్కన ఇసుక లారీలు, టిప్పర్లు రోడ్డు సైడ్ పార్కింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నాయని అటువంటి వాహనాలను కూడా అక్కడ పార్కింగ్ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగిందన్నారు.

# రోటరాక్ట్ క్లబ్ 13వ ఇన్స్టలేషన్ ఘనంగా నిర్వహణ




మేడ్చల్, డిసెంబర్ 15 ( మనం జిల్లా ప్రతినిధి ): రోటరాక్ట్ జిల్లా 3150 ఆధ్వర్యంలో పనిచేస్తున్న సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల రోటరాక్ట్ క్లబ్ 13వ ఇన్స్టాలేషన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణం రోజమ్మ హాల్లో ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం అందిస్తున్న నిరంతర సహకారం, మార్గదర్శకత్వంతో రోటరాక్ట్ క్లబ్ విద్యార్థుల నాయకత్వ వికాసం, వ్యక్తిత్వ అభివృద్ధి వృత్తి నైపుణ్యాల పెంపకంపై చురుకుగా పనిచేస్తోందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి టి.వి. రెడ్డి, జిల్లా రోటరాక్ట్ ప్రతినిధి రోట్రాక్టర్ వంశీ వినోద్, గ్రూప్ రోటరాక్ట్ ప్రతినిధి రోట్రాక్టర్ ఏవీఎస్ఎస్ పవన్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా క్లబ్ గత ఏడాదిలో నిర్వహించిన వృత్తి అభివృద్ధి కార్యక్రమాలు, స్నేహబంధ కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు, క్లబ్ నిర్వహణ కార్యక్రమాల వివరాలను సభ్యులు వివరించారు.ఈ కార్యక్రమంలోని ముఖ్య ఘట్టంగా నూతన అధ్యక్షురాలిగా రోట్రాక్టర్ హేమలత పుల్లోజు, కార్యదర్శిగా రోట్రాక్టర్ సాయి మణీష్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ, రోటరాక్ట్ క్లబ్ విద్యార్థులకు సేవతో పాటు నాయకత్వం, వృత్తి పరమైన దిశను అందించే వేదికగా కొనసాగుతుందని తెలిపారు. అన్ని విభాగాలలో సమతుల్యమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్లబ్తో పాటు సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రతిష్ఠను మరింత ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యదర్శి సాయి మణీష్ గౌడ్ మాట్లాడుతూ, సభ్యుల చురుకైన భాగస్వామ్యంతో క్లబ్ కార్యకలాపాలను క్రమబద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు.విద్యార్థుల్లో నాయకత్వం, బాధ్యతాభావం మరియు సేవాస్ఫూర్తిని పెంపొందిస్తున్న సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యానికి రోటరాక్ట్ క్లబ్ కృతజ్ఞతలు తెలిపింది. రోటరాక్ట్ జిల్లా 3150లో సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల రోటరాక్ట్ క్లబ్ అత్యంత చురుకైన క్లబ్లలో ఒకటిగా గుర్తింపు పొందుతూ, విద్యార్థి అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## సమైక్య భారత శిల్పి

**నిజాంను వణికించిన ఉక్కుమనిషి**
**ఘనంగా పటేల్ 75వ వర్ధంతి**
**నేక్నాపూర్ డివిజన్లో ఘన నివాళి**



డిసెంబర్ :15 (మనం న్యూస్) మణికొండ భారత దేశపు తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతిని మణికొండ మున్సిపాలిటీ నేక్నాపూర్ డివిజన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం నేతలు మాట్లాడుతూ.. 562 సంస్థానాలను భారత యూనియన్లో విలీనం చేసి, అఖండ భారతావని ఆవిర్భావానికి బాటలు వేసిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. ముఖ్యంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారత్లో విలీనం చేసేలా నిజాంను సైతం తలవంచిన ధీరుడని గుర్తుచేశారు. దేశ సమైక్యత కోసం, రక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బి.రవికాంత్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు జైసిద్దప్ప, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, ప్రధాన కార్యదర్శి శివరాంరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాకనాటి సత్యనారాయణ, కోశాధికారి వై.యాదయ్య, నాయకులు కందుల శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ శంకర్ సింగ్, శ్రీకాంత్, రేఖ ఆనందరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తా: ఆదం సంతోష్



సికింద్రాబాద్, 15డిసెంబర్ (మనం న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తానని సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు తార్నాక డివిజన్లోని లాలాపేటలో స్థానిక నాయకులతో కలిసి సంతోష్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. డివిజన్లోని సత్య నగర్, శాంతినగర్, జయశంకర్ స్టేడియం, డబుల్ బెడ్ రూమ్, లాలాపేట్, వినోబా నగర్ వివిధ బస్తీలలో చేపట్టిన 3 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సురేష్ లాల్, అమర్నాథ్ గౌడ్, బ్రహ్మజీ, కిషోర్, ప్రవీణ్ లాల్, అనిరుద్, శ్యామ్, శేఖర్, శైలేందర్, రాజు, విశాల్, అశోక్, శ్రీను, లూథర్, మహేష్, కిరణ్, ప్రసాద్, అరుణ్, చక్రి, సురేష్ యాదవ్, శశాంక్, నరేష్, కిట్టు, హనుమంత్, గోపాల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## సిమెంట్ కాల్వను తక్షణమే పూర్తి చేయాలి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన**
**కోల రవీందర్ ముదిరాజ్**

మేడ్చల్, డిసెంబర్ 15 ( మనం జిల్లా ప్రతినిధి ): మేడ్చల్ జిల్లా సూరారం లోని రోడ్డు మధ్య సిమెంట్ కాలువ నిర్మాణం చేపట్టి అర్ధాంతరంగా వదిలేశారని, దాన్ని వెంటనే పూర్తి పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ప్రజావాణిలో అందజేసిన వినతి పత్రంలో కోరారు. నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తయితుందో అర్థం కానీ పరిస్థితిలో ఉందని తెలిపారు సూరారం చౌరస్తాలో నాలుగు నెలల క్రితం ప్రారంభించిన సిమెంట్ కాలువ పూర్తి కాలేదని తెలిపారు.75 శాతం పూర్తి చేసి మధ్యలో వదిలేశారని ఆరోపించారు. దీనివల్ల రాకపోకలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని, సాయంత్రం సమయంలో వాహనాలు వెళ్లాలంటే భయపడుతున్నారని అందులో పడి దెబ్బలు కూడా తగిన సందర్భాలు ఉన్నాయ ని పేర్కొన్నారు. కావున అది పూర్తి చేసినట్లయితే విద్యార్థులకు ఉద్యోగులకు పోలీసులకు కూడా పని తగ్గుతుందని దీనివల్ల రవాణా వాహనాలు వెళ్లడానికి గంటల తరబడి ఈ చౌరస్తాలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని,ఈ నిర్మాణం ఆగిపోవడంతో ద్విచక్ర వాహనాలు పడి గాయాల పాలవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు.ఈ నెల ఆఖరిలోపు పూర్తి చేయని పక్షంలో మేమే మట్టితో పూడ్చి వాహనాలు వెళ్ళే విధంగా చేస్తామని తెలిపారు.

# కూరగాయల సాగులో మెలకువలపై శిక్షణ కార్యక్రమం ప్రారంభం




మేడ్చల్, డిసెంబర్ 15( మనం జిల్లా ప్రతినిధి ): వాతావరణానికి అనువైనటువంటి వంగడాల పెంపకం, కూరగాయల నిలువ కాలాన్ని పెంచడానికి, పంట అనంతరం తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల పై తెలంగాణ ప్రభుత్వం ఉద్యానశాఖ ద్వారా కూరగాయల సాగులో మెళకువలు అనే శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ప్రారంభించారు. 3రోజుల పాటు ఇండో ఇజ్రాయిల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈ ఈ కార్యక్రమం జరుగుతుందని ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి తెలిపారు.సోమవారం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ వెజిటెబుల్స్ అండ్ ఫ్లవర్స్ అనే కార్యక్రమాన్ని జీడిమెట్లలో నిర్వహించిన కార్యక్రమంలో కూరగాయల పెంపకంలో నిపుణులైన ఇజ్రాయిల్ ఎంబస్సీ అగ్రికల్చర్ అటాచ్ మాషావ్ ఉరిరాబిన్ స్టీన్, డ్యానిల్ హదాద్ ఎంబస్సీ ఆఫ్ ఇజ్రాయిల్, జిల్లా ఉద్యాన శాఖాధికారి శ్రీధర్, 12 రాష్ట్రాల నుండి 40 మంది ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం కూరగాయలు, పూలు పండించే రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మట్టిరహిత కూరగాయల సాగు పై శిక్షణ ఇవ్వడంతో పాటు బిందుసేద్యం యొక్క ప్రాముఖ్యత గురించి, నీటిలో కరిగే ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేస్తారన్నారు. వాతావరణానికి అనుగుణంగా వంగడాల గురించి, కూరగాయలు ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు తీసుకోవలసి జాగ్రత్తల పై, పంట కోత అనంతరం తీసుకోవలసిన పద్ధతుల గురించి ప్రతినిధులు సుబ్బారావు, శేక్ నాథ్ వివరించారు. కూరగాయలలో సులిపురుగుల నివారణకు తీసుకోవలసిన సూచనలు సలహాలు పిడి.మాణిక్యరావు తెలిపారు. భారత ప్రభుత్వ అగ్రికల్చర్ పిడి బ్రహ్మ దేవ్ మాట్లాడుతూ కూరగాయల అంటుకట్టుట సూత్రాలు మరియు అభ్యాసం, కూరగాయలు,పూల సాగులో చాలా రకాలు, వాటి ఉపయోగాల గురించి వివరించారు. డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ యాస్మిన్ బాషా, దృశ్యమాధ్యమ మీడియా ద్వారా వర్చువల్ గా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రసంగిస్తూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.



# నార్సింగికి మూడు.. మణికొండకు రెండా?

**శాస్త్రీయంగా విభజన చేపట్టాలి**

**నాలుగు డివిజన్లు కేటాయించాలి**

**జీహెచ్ఎంసీ అధికారులకు కాంగ్రెస్ వినతి**

డిసెంబర్: 15 మణికొండ( మనం న్యూస్): మణికొండ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీ పరిధిలోకి విలీనం చేస్తూ, కేవలం రెండు డివిజన్లుగా మాత్రమే విభజించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. జనాభా ప్రాతిపదికన మణికొండను నాలుగు డివిజన్లుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మణికొండ జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో అధికారులకు తమ అభ్యంతరాలను రాతపూర్వకంగా అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ మాట్లాడుతూ.. అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. డివిజన్ల విభజన శాస్త్రీయంగా జరగలేదని ఆరోపించారు. తక్కువ ఓటర్లు, పరిమిత జనాభా కలిగిన నార్సింగి మున్సిపాలిటీని మూడు డివిజన్లుగా విభజించిన అధికారులు.. దానికి రెట్టింపు స్థాయిలో 90 వేలకు పైగా ఓటర్లు, మూడు లక్షలకు పైగా జనాభా కలిగిన మణికొండను కేవలం రెండు డివిజన్లుగా కుదించడం దారుణమన్నారు.అధికారులు వెంటనే ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని, మణికొండ విస్తీర్ణం, జనాభాకు అనుగుణంగా నాలుగు డివిజన్లుగా పునర్విభజన చేయాలని డిమాండ్ చేశారు. మా అభ్యంతరాలను పరిశీలించి తగు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, బి.రాజు, ముత్యాలు, పురుషోత్తం, తాజుద్దీన్, ఏ.రాజు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సతీష్, అఖిల్, ప్రవీణ్ కుమార్, మహేందర్ రెడ్డి, రవికాంత్, నరేందర్, కుమార్, శరత్, శ్రవణ్, పవన్, కరుణాకర్, మనోజ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత శిఖరాలకు 'విద్యే' సోపానం

**హాజరైన మాజీ ఎమ్మెల్యే భిక్షపతి, బీజేపీ నేత రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి, మనం న్యూస్ : విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నా, పేదరికాన్ని జయించాలన్నా విద్య ఒక్కటే ఏకైక మార్గమని మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం చందానగర్ డివిజన్లోని సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 500 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన భిక్షపతి యాదవ్, రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ... రానున్నది ఏఐ యుగమని, భవిష్యత్తు సవాళ్లను, పోటీ ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలంటే విద్యార్థి దశ నుంచే పట్టుదల అవసరమని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ, క్రమశిక్షణతో మెలిగితే తల్లిదండ్రులకు మంచి పేరు తేవడంతో పాటు సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందుతారని వారు తెలిపారు. మనం ఉన్నత స్థానంలో స్థిరపడితే, మరికొందరికి సహాయం చేసే అవకాశం దక్కుతుందన్నారు. విద్యార్థులకు భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైనా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, అనంత రెడ్డి, ఎల్లేష్, వసంత్ యాదవ్, రామచంద్ర రెడ్డి, నరేందర్, ప్రసాద్, రమణయ్య, శ్రీనివాస్, రామ్ రెడ్డి, గణేష్, పద్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

# సుతారిగూడ స్మశాన వాటికకు దారిని పునరుద్ధరించాలి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేత సకార బోయిన మల్లేష్ ముదిరాజ్**

మేడ్చల్, డిసెంబర్ 15( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి జిహెచ్ఎంసి పరిధిలోని సుతారిగూడ గ్రామంలో వరదనీటితో ఏర్పడిన చెరువు కారణంగా స్మశాన వాటికకు వెళ్లే మార్గం మూసుకుపోయిందని దానిని మళ్లీ పునరుద్ధరించాలని గుండ్ల పోచంపల్లి జిహెచ్ఎంసి వర్కింగ్ ప్రెసిడెంట్ సాకార బోయిన మల్లేష్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సకారబోయిన మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో, సుతారిగూడ గ్రామ నివాసులమని . మా గ్రామానికి చెందిన స్మశాన వాటిక గత 60 సంవత్సరాలుగా నిరంతరంగా ఉపయోగంలో ఉందని తెలిపారు . అయితే ఇటీవల వరదనీటితో చెరువు ఏర్పడిన కారణంగా స్మశాన వాటికకు వెళ్లే మార్గం పూర్తిగా మూసుకుపోయిందని తెలిపారు.దీంతో సుతారిగూడ గ్రామ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని. స్మశానానికి వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో, సుతారిగూడ చెక్పోస్ట్ నుండి మైసమ్మ వరకు ఉన్న ప్రధాన రహదారి పక్కన అంత్యక్రియలు నిర్వహించవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇది గ్రామస్తులకు తీవ్రమైన ఇబ్బందులు, మానసిక వేదన అసౌకర్యాన్ని కలిగిస్తోందన్నా రు.ఈ అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, స్మశాన వాటికకు తిరిగి మార్గం కల్పించేందుకు చెరువు మీదుగా చిన్న పైప్లైన్, ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు ఆమోదాలు మంజూరు చేయాలని నీటిపారుదల శాఖను మనవి చేసుకుంటున్నామని తెలిపారు.. దీనివల్ల మా సమాజపు హక్కులు, సంప్రదాయాలకు అనుగుణంగా గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించుకోవడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు.

సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా సకారబోయిన మల్లేష్ ముదిరాజ్ కోరారు అవసరమైతే దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.





# ఘనంగా మేడ్చల్ జిల్లా టీడబ్ల్యూజె ఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జి వేణు గౌడ్ జన్మదిన వేడుకలు

ఘట్కేసర్ మనం న్యూస్ డిసెంబర్ 15: ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ మేడ్చల్ జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు జి వేణు గౌడ్ జన్మదిన వేడుకలు సీనియర్ జర్నలిస్ట్ చింతల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సీనియర్ జర్నలిస్ట్ చింతల రాజశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నారని తెలిపారు. మరెన్నో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. జర్నలిస్టుల సమస్యల గురించి అనునిత్యం పోరాడుతూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ బిజెపి పార్టీ అధ్యక్షులు నానవత్ సురేష్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ తాల్క రాములు, భాగ్య, జహీరుద్దీన్, బొడ్డు నరసింహారావు, బోదాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణిలో 107 ఫిర్యాదులు

మేడ్చల్, డిసెంబర్ 15 ( మనం జిల్లా ప్రతినిధి ): ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (107) ఫిర్యాదులు అందాయి. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లొ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అల్కాపూర్ టౌన్షిప్, రోడ్ నెంబర్ 13లో అక్రమ కట్టడాలు



డిసెంబర్ :15 మణికొండ (మనం న్యూస్): అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 13లో అక్రమ కట్టడాలు అధికారుల నిర్లక్ష్యంతో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అనుమతులు లేకుండా బిల్డర్లు భారీ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల వల్ల రోడ్లు సంకుచితమై, ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ప్రమాదాలు పెరుగుతున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకొని బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ స్థలంలో తీసిన గోతులను పూడ్చిన రెవెన్యూ అధికారులు

**మనం దినపత్రిక కథనానికి స్పందన**

**ప్రభుత్వ స్థలంలో ఉన్న పుట్ పాతులను తొలగించిన రెవెన్యూ అధికారులు**

**విలేకరులపై నోరు పారేసుకున్న వెంచర్ సంబంధికులు**



మేడ్చల్, డిసెంబర్ 16 ( మనం జిల్లా ప్రతినిధి): ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని శ్రీరంగవరంలో ఏర్పాటు చేసిన జనప్రియ వెంచర్ లోని ప్రభుత్వ భూమి తవ్వకాలు చేపడుతూ మట్టిని తరలిస్తున్నారు అంటూ మనం దినపత్రిక వచ్చిన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. మేడ్చల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార్ ఆధ్వర్యంలో జనప్రియ వెంచర్ లోని 218 సర్వే నెంబర్ లో విచారణ జరిపారు. 218 సర్వేనెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి నుండి కొంత భాగంలో తవ్వకాలు చేపడుతూ ఎర్ర మట్టిని తరలిస్తున్నట్లు గుర్తించారు. ఇదేవిధంగా 218 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిలో ఫుట్ పాత్ లు ఉన్నట్లు గుర్తించారు. 218 ప్రభుత్వ స్థలంలో సర్వే చేసేంత వరకు ఇందులో నుంచి మట్టి తరలించవద్దు అంటూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార్ సంబంధిత వెంచర్ నిర్వాహకులను ఆదేశించారు. ఇదే విధంగా ప్రభుత్వ స్థలంలోకి వచ్చిన ఫుట్ పాతులను తొలగించారు. ఎర్ర మట్టి కోసం తవ్విన గోతులను పూడ్చివేంచారు.

**విలేకరులపై నోరు పారేసుకున్న స్థానికులు**

జనప్రియ వెంచర్ లోని 218 సర్వే నెంబర్లు రెవెన్యూ అధికారులు విచారణ జరుగుతున్న సమయంలో ఓ పాత్రికేయుడు ఫోటోలు తీస్తుండగా ఆయన పైన స్థానికులు నోరు పరేసుకున్నారు. నోటికి వచ్చిందల్లా తిడుతూ ఇక్కడి నుండి ఎలా వెళ్తావు అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. రెవెన్యూ అధికారులు జరుపుతున్న విచారణ పై విలేటర్లు ఫోటోలు తీస్తే తప్ప అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. 218 సర్వేనెంబర్ లో ఉన్న ప్రభుత్వ స్థలంలోని కొంత భాగం లో గోతి తవ్వి ఎర్రమట్టి తరలించుకపోతే తప్పులేదు కానీ వాటిని ఫోటోలు తీయడం ఎలా తప్పు అవుతుందంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. విలేకరులపై దురుసుగా ప్రవర్తించడానికి ఆ గ్రామస్తుల్లో కొందరు పూర్తిగా ఖండించారు. విలేకరులు వారి డ్యూటీ చేసుకోవడం కూడా తప్పేనా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

**జనప్రియలో మొదటి నుంచి వివాదాలే**

శ్రీ రంగవరంలో ఏర్పాటు చేసిన జనప్రియ వెంచర్ లో మొదటి నుండి వివాదాల నెలకొన్నాయి. జనప్రియ వెంచర్ ను 218 సర్వే నెంబర్ లో 15 ఎకరాల మూడు గుంటల స్థలంలో వెంచర్ ను వేశారు. అయితే ఇందులో అసైన్డ్ భూమి లోని రోడ్డును కబ్జా చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా 218 సర్వేనెంబర్ లో ఉన్న పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాలయం చెందిన ఎకరం 20 గుంటల స్థలాన్ని సైతం వెంచర్లో కలుపుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో గ్రామంలో గత కొద్దిరోజుల నుండి వివాదం సాగుతుంది. ఈ విషయంలో అప్పటి తహసిల్దార్ శైలజ విచారణ జరిపి జనప్రియలో ప్రభుత్వ స్థలం ఉన్నట్లు గుర్తించి అక్కడ ఇది ప్రభుత్వ స్థలం అంటూ బోర్డును సైతం పాతారు. తాజాగా ఈ ప్రభుత్వ స్థలంలోని కొంత భాగం నుండి తవ్వకాలు చేపట్టి మట్టిని తరలించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఇలా జనప్రియ వెంచర్ వివాదాలతో వార్తల్లో నిలుస్తుంది.

## ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం విగ్రహం పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**సైదులు యాదవ్**



సికింద్రాబాద్, 15డిసెంబర్ (మనం న్యూస్) తెలంగాణ సంస్కృతిక కళలకు, జానపద కళలకు కేంద్రం అయిన రవీంద్ర భారతి లో ప్రముఖ గాయకుడు దివంగత ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం విగ్రహం పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎస్పీ విగ్రహాన్ని పెట్టడాన్ని నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆరట్స్ కళాశాల వద్ద బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఆంధ్రప్రాంతం వారి విగ్రహాలను తెలంగాణలో ఎందుకు ప్రతిష్ట చేస్తున్నారో తెలంగాణ ప్రజలకు తెలియజేయాలన్నారు. తెలంగాణ ప్రాంతం విముక్తి కోసం ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాటం చేసిన మేధావులు, కవులు, కళాకారుల విగ్రహాలను ట్యాంక్ బండ్ మీద ఎందుకు ప్రతిష్ట చేయడం లేదో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతం వనరులను దోచుకున్న ఆంధ్ర ప్రాంతం దోపిడిదారుల విగ్రహాలు ఏర్పాటు దేనికి సంకేతమన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో గద్దర్, అందె శ్రీ, గూడ అంజయ్య, సంగం రెడ్డి సత్యనారాయణ, శ్రీకాంత చారి, బెల్లి లలిత, ప్రభాకర్ రెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేస్తే తప్పకుండా కూల్చి వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్లె ఆంజనేయులు, మహేష్ గౌడ్, మీసాల మహేష్, నూకల మధు యాదవ్, చిందం మధు, అశ్విన్, నరేష్ గౌడ్, కంబాలపల్లి మహేష్, నగేష్, శివ, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీవెనలు ప్రజాలందరిపై ఉండాలి

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త రవిగౌడ్**

**ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజా**

మేడిపల్లి మనం న్యూస్ డిసెంబర్ : 15 అయ్యప్ప స్వామి దీవెనలు ప్రజాలందరిపై ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్ అన్నారు. సోమవారం సాయి లక్ష్మి డెవలపర్స్ అధినేత బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శెట్టి హరికాంత్ గుప్తా ఆధ్వర్యంలో రాఘవన్ గురుస్వామి చేతులమీదుగా చెంగిచెర్ల శ్రీ వెంకటేశ్వరా కాలనీలోని శెట్టి హరికాంత్ గుప్తా నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో వేదపండితుల మంత్రోచ్ఛారణలతో,అయ్యప్ప స్వామి భక్తులు,సంగీత కళాకారుల భజనలు అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమనికి మాజీ కార్పొరేటర్ కొత్త చెందర్ గౌడ్, బోడుప్పల్ కార్పొరేషన్, మాజీ వార్డ్ సభ్యులు కుర్ర శివశంకర్ డివిజన్ నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త రవి గౌడ్ మాట్లాడుతూ మన సంప్రదాయాల పరిరక్షణకు, భక్తి భావనలకు ఇలాంటి పూజలు,యాగాలు గొప్ప వేదికలనీ, ఎంతో శ్రద్ధతో భక్తితో ఈ అయ్యప్ప స్వామి మహా పడి పూజా మహోత్సవం నిర్వహించిన శెట్టి హరికాంత్ గుప్తా కుటుంబనికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ఉండేటట్టు అయ్యప్ప స్వామి దీవించాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సీసా వెంకట్ గౌడ్, అరటికాయల భాస్కర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# కొత్త అవకాశాల కోసం నిరంతర అన్వేషణ

**-శాంసంగ్ సీఈఓ టిఎం రోహ్**




పంజాగుట్ట,మనంన్యూస్:కొత్త అవకాశాల కోసం శాంసంగ్ నిరంతర అన్వేషణ చేస్తోందని శాంసంగ్ సీఈఓ టిఎం రోహ్ అన్నారు.శాంసంగ్ గెలాక్సీ జెడ్ ట్రైఫోల్ స్మార్ట్ ఫోన్ ఆవిష్కరణ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు కొత్త మొబైల్ అనుభవాలు ఇచ్చేందుకు తామెల్లప్పుడూ తపిస్తుంటామన్నారు.అందులో భాగంగా గెలాక్సీ ట్రైఫోల్ స్మార్ట్ ఫోన్ ను పరిచయం చేస్తున్నాం అన్నారు.ఫోల్డబుల్ విభాగంలో దశాబ్దపు ఆవిష్కరణల పునాదిపై గెలాక్సీ జెడ్ ట్రైఫోల్ రూపొందించామన్నారు.మల్టీ ఫోల్డింగ్ డిజైన్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యంత అధునాతన ఫోల్డబుల్ టెక్నాలజీతో ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది నిదర్శనంగా నిలుస్తుందన్నారు.దీని స్లిమ్ ప్రొఫైల్ ప్రీమియం ఫోన్ పోర్టబిలిటీని నిర్ధారిస్తుందన్నారు.ఇది అత్యుత్తమ పనితీరును అందిస్తుందన్నారు.రెండుసార్లు తెరిచినప్పుడు ఇది 10-అంగుళాల అద్భుతమైన డిస్ప్లేను ఆవిష్కరిస్తుందన్నారు.ఉత్పాదకతను,సినిమా వీక్షణ అనుభవాన్ని మరో స్థాయికి తీసుకువెళుతుందని చెప్పారు.ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా బెస్ట్-ఇన్-క్లాస్ మొబైల్ అనుభవాన్ని ఇది అందిస్తుందన్నారు. మొబైల్ వర్క్,సృజనాత్మకత,కనెక్టివిటీకి సాధ్యమయ్యే సరిహద్దులను గెలాక్సీ జెడ్ ట్రైఫోల్ ఇప్పుడు విస్తరిస్తోందని వివరించారు.కేవలం 3.9 మిల్లీమీటర్ల మందంతో ఉండే గెలాక్సీ జెడ్ ట్రైఫోల్ ఫ్లాగ్షిప్ స్థాయి పనితీరును అందిస్తుందని తెలియజేశారు.దీనికి గెలాక్సీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్నాప్డ్రాగన్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్ఫామ్,200 మెగాపిక్సెల్ కెమెరా,శాంసంగ్ ఫోల్డబుల్ ఫోన్లలోనే అతిపెద్ద బ్యాటరీ శక్తినిస్తాయన్నారు.సమతుల్యమైన పవర్ డెలివరీ, రోజంతా ఉండే బ్యాటరీ లైఫ్ కోసం...5,600 ఎంఏహెచ్ త్రీ-సెల్ బ్యాటరీ సిస్టమ్ను పరికరం 3 ప్యానెళ్లలో అమర్చారన్నారు.45 వాట్ల సూపర్-ఫాస్ట్ ఛార్జింగ్తో కలిపి,గెలాక్సీ జెడ్ ట్రైఫోల్ వినియోగదారులు పరిమితులు లేకుండా స్ట్రీమింగ్,క్రియేషన్,పని చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని వెల్లడించారు.గెలాక్సీ జెడ్ ట్రైఫోల్డ్లోని 'జెమిని లైవ్',మల్టీమోడల్ ఏఐతో మెరుగుపరచబడిందన్నారు.ఇది వినియోగదారులు చూసేది,చెప్పేది,చేసేది అర్థం చేసుకుంటుందని చెప్పారు.హై-లెవల్ మల్టీటాస్కింగ్ కోసం యాప్ల మధ్య మారాల్సిన అవసరం లేకుండానే...వినియోగదారులు సందర్భోచిత ప్రశ్నలను అడగవచ్చు, సమాధానాలు పొందవచ్చని ప్రకటించారు.




## మహీంద్రా ఎక్స్ యువి 7ఎక్స్ ప్రీ-బుకింగ్స్ ప్రారంభం


బంజారాహిల్స్,మనంన్యూస్:భారతదేశ ప్రముఖ ఎస్యూవీ తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా తమ అత్యంత హైటెక్, ప్రీమియం ఎస్యూవీ అయిన ఎక్స్ యువి 7ఎక్స్ కోసం ప్రీ-బుకింగ్స్ను ప్రారంభించినట్లు వెల్లడించింది.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ వాహనం కోసం కస్టమర్లు నేటి నుంచి ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని తెలిపింది.ఈ విషయమై సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ కేవలం రూ.21 వేలు చెల్లించి ఈ ప్రీమియం ఎస్యూవీని బుక్ చేసుకునే అవకాశం కస్టమర్లకు కల్పిస్తున్నాం అన్నారు.ప్రీ-బుకింగ్ సమయంలోనే కస్టమర్లు తమకు నచ్చిన డీలర్షిప్,ఇంధనం రకం (పెట్రోల్/డీజిల్),ట్రాన్స్మిషన్ ఆప్షన్ (మాన్యువల్/ఆటోమేటిక్)ను ఎంచుకోవచ్చని తెలిపారు.మహీంద్రా డీలర్షిప్లతో పాటు కంపెనీ ఆన్లైన్ మాధ్యమాల ద్వారా కూడా ఈ బుకింగ్ సదుపాయం అందుబాటులో ఉందని వెల్లడించారు.



## ప్రజల సంక్షేమానికి పాటుపడే పార్టీ బీఆర్ఎస్

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**ఎలికట్ట గ్రామం నుండి బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు**

షాద్ నగర్, డిసెంబర్ 15:(మనం న్యూస్) ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ కాంగ్రెస్ నాయకులు భవాని మాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజు, హనుమాన్ గుడి చైర్మన్ నారం దినేష్ రెడ్డి, వార్డు సభ్యులు సులోచన, కళమ్మ, కవిత, మాజీ వార్డు సభ్యులు శ్రీ పాద రెడ్డి తదితరులు మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అంజయ్య మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఈ రెండేళ్ళ కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని. మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా పల్లెల్లో గులాబీ పార్టీకి మంచి ఆదరణ లభించిందని అన్నారు. పార్టీలో చేరివారికి శుభాకాంక్షలు తెలియాయజేసి, పార్టీ శ్రేయస్సుకోసం కృషిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో భవాని మాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజు, హనుమాన్ గుడి చైర్మన్ నారం దినేష్ రెడ్డి, వార్డు సభ్యులు సులోచన, కళమ్మ, కవిత, మాజీ వార్డు సభ్యులు శ్రీ పాద రెడ్డి, కార్తీక్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, అమృత, కృపాద్ రెడ్డి, సుభాష్ గౌడ్, సురేష్ యాదవ్, వెంకటేష్, లోకేష్, చెన్నయ్య, సీమ కుమార్, పిట్టల రాజు, శివ, పిట్టల శ్రీను, జంగం రాజేష్, సూర్య, శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, రాకేష్, రంగయ్య, రమేష్, బోనేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



## 8వ వేతన సంఘం ప్రక్రియ వేగవంతం చేయాలి


**మర్రి రాఘవయ్య**

సికింద్రాబాద్, 15డిసెంబర్ (మనం న్యూస్) భారతీయ రైల్వేలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ చిలకలగూడ ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికుల జీత భత్యాల సవరణకి నియమించిన 8వ వేతన సంఘం అమలులో కనీస వేతనం 55వేల రూపాయలుగా నిర్ణయించాలని, అదే నిష్పత్తిలో అన్ని క్యాడర్లలో ఉండేలా చర్యలు చేపట్టాలని, 50 శాతం దాటిన కరువు భత్యాన్ని మూల వేతనంలో కలపాలని స్తంభింప చేసిన 18 నెలల కరువు భత్యం విడుదల చేయాలని తెలిపారు. ప్రైవేటీకరణ, సరళీకరణ పేరిట రైల్వేలను ప్రైవేట్ పరం చేయవద్దని, మరో ఇండిగో ఉదంతం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వందే భారత్ రైళ్లల్లో ధరలు అధికంగా ఉండటం వలన సామాన్యులు అందులో ప్రయాణం చేయలేక పోతున్నారని, కార్మిక సంఘాలు అభిప్రాయాలు తీసుకోకుండా కొత్త కార్మిక చట్టాలు అమలు వలన కార్మికులు హక్కులు కోల్పోయారని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1617 లక్షల టన్నుల సరుకు రవాణా లక్ష్యాన్ని సాధించినట్లు ఉద్యోగుల అంకిత భావంతో ఇది సాధ్యమయిందన్నారు. 19వేల కిలో మీటర్ల కొత్త లైన్లు నిర్మించిన అదే నిష్పత్తిలో ఉద్యోగ నియామక ప్రక్రియ జరగలేదన్నారు. బాలాసోర్ వంటి రైలు ప్రమాదాలు జరగకుండా భద్రత విభాగాల్లో ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు. 34 వేల కోట్లు లీజు ఛార్జీలు, 16వేల కోట్ల రూపాయలు సంవత్సరానికి వడ్డీ చెల్లిస్తున్నట్లు అమృత్ భారత్, సుందరీకరణ, నవీనకరణ పేరుతో వృధా ఖర్చు తగ్గించి, రైలు పట్టాలు పటిష్టపరిచి రైళ్ళ వేగం పెరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. స్టేషన్ల విపరీతమైన ఖర్చుతో జపాన్ సాంకేతికతతో బుల్లెట్ రవాణా ఎలా ఉండుందో వేచి చూడాలని అన్నారు. విజయవాడలో ఈనెల 17, 18 తేదీల్లో ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ కౌన్సిల్ నిర్వహించనున్నట్లు, అందులో సభ్యులతో చర్చించి, మరిన్ని నిర్ణయాలు తీసుకొని రైల్వే ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు మర్రి రాఘవయ్య తెలిపారు. సమావేశంలో ఎంప్లాయిస్ సంఘ్ అధ్యక్షులు ఎ.ప్రభాకర్, సంయుక్త ప్రధాన కార్యదర్శి భరణీ భానుప్రసాద్, మీడియా ఇంచార్జీ షేక్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి తోడుంటా

**పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**
**సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

షాద్ నగర్, డిసెంబర్ 15:(మనం న్యూస్) గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తూ ప్రజల మన్ననలు చూరగొనాలని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి పిలుపునిచ్చారు. కొందరు మండలం మహాదేవ్ పూర్ గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా తోడుంటానని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. మండలం మహాదేవ్ పూర్ గ్రామ సర్పంచుగా ఎన్నికైన బోడంపాటి అనుశరవీందర్ రెడ్డి,ఉప



సర్పంచ్ గోపిగడ్డ బాలరాజ్, వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాదేవపూర్ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఇందుకు అందరు సహకారం అవసరమని అన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు.



# ఒకే కాలనీ.. ఒకే డివిజన్

**హద్దుల మార్పుపై జోనల్ కమిషనర్కు వినతి**

**247, 248 డివిజన్ల విభజనలో లోపాలు**

**అభ్యంతరాలను వెలుబుచ్చిన బీజేపీ నేతలు**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : శేర్లింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన వార్డుల పునర్విభజన ప్రక్రియలో దొర్లిన లోపాలను సవరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఒకే కాలనీని రెండు ముక్కలుగా చేసి వేర్వేరు డివిజన్లలో కలపడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సోమవారం జీహెచ్ఎంసీ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్కు వినతిపత్రం అందజేశారు. వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. వంశీ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు కమిషనర్ను కలిసి ప్రధానంగా 247, 248 డివిజన్ల హద్దుల ఖరారు, పేర్ల మార్పుపై చర్చించారు.ఒకే కాలనీని రెండుగా విభజించి వేర్వేరు డివిజన్లలో కలపడం వల్ల భవిష్యత్తులో పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతాయని, హద్దుల సమస్యలతో పాటు కాలనీ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని నేతలు వివరించారు. ప్రజా సౌకర్యం దృష్ట్యా ఒక కాలనీ మొత్తాన్ని ఏదో ఒక డివిజన్ పరిధిలోకే తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అశాస్త్రీయంగా ఉన్న హద్దులను సవరించి, డివిజన్ పేర్లను కూడా సరైన రీతిలో మార్చాలని కోరారు. దీనిపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, అభ్యంతరాలను పరిశీలించి సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొరదల నరేష్, నాయకులు కేశవరావు, నరేందర్ రెడ్డి, దుర్గాప్రసాద్, గోపాలరావు, రేపన్ రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పటేల్‌కు నివాళి.. కౌన్సిల్‌పై సమీక్ష

**బీజేపీ రాష్ట్ర ఆఫీసులో వర్ధంతి కార్యక్రమం**

**కార్పొరేటర్లతో రామచంద్రరావు భేటీ**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ సమగ్రత కోసం పటేల్ చేసిన సేవలను, ఆయన తెగువను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం మంగళవారం జరగనున్న జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంపై కార్పొరేటర్లతో ప్రత్యేక రివ్యూ మీటింగ్ నిర్వహించారు. కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యల ప్రస్తావనపై కార్పొరేటర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు బీజేపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హైడ్రా దృష్టి సాధించాలి

**కూల్చిన రిసార్ట్ మళ్లీ నిర్మాణం**
**చెరువులో నే నిర్మాణం**






మేడ్చల్, డిసెంబర్ 15 ( మనం జిల్లా ప్రతినిధి ): మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజల్ లో ఓ రిసార్ట్ ను చెరువులోనే నిర్మిస్తున్నారు. సమీప కోమటి కుంట చెరువులో నే నిర్మిస్తున్న ఈ రిసార్ట్ పై హైడ్రా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. చెరువులో గానీ, చెరువు ఎఫ్ టి ఎల్ లో గాని నిర్మాణాలు చేపడితే నిమిషంలో వాళ్లే హైడ్రా అధికారులు .. చెరువులోనే రిసార్ట్ నిర్మాణం చేపట్టిన దాని వైపు హైడ్రా అధికారులు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఇదే రిసార్ట్ కోమటికుంట చెరువుకు ఎఫ్టీఎల్ లో ఉందన్న నేపంతో కూల్చివేశారు. ఒక సంవత్సరం అనంతరం అదే రిసార్ట్ ను పేరు మార్చి మళ్లీ పునర్నిర్మాణం చేపట్టిన హైడ్రాధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అసలు ఏం జరిగింది**

మేడ్చల్ జిల్లా తుంకుంట జిహెచ్ఎంసి పరిధిలోని దేవర యాంజల్ శివారులో ఉన్న పకృతి రిసార్ట్ సమీపంలో ఉన్న కోమటికుంట చెరువు ఎఫ్ టి ఎల్ లో ఉంది అంటూ గత సంవత్సరం హైడ్రాధికారులు కూల్చివేశారు. 434 సర్వే నెంబర్ లో ని 5 ఎకరాల 30 గుంటల్లో కోమడికుంట చెరువు ఉంది. ఈ చెరువు ఎఫ్ టి ఎల్ లో ప్రకృతి రిసార్ట్ ను నిర్మించారు. అయితే దీనిపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో హైడ్రాధికారులు జెసిబి సహాయంతో మొత్తం కూల్చివేశారు. ఇది జరిగిన సంవత్సరం తర్వాత మళ్లీ హైడ్రా కూల్చి వేసిన స్థలంలోనే తాత్కాలికగా రిసార్ట్లు ఏర్పాటు చేసి విందులు వినోదాలకు అద్దెకిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అప్పుడు ప్రకృతి రిసార్ట్ అని పేరును మార్చి పామ్ విండ్స్ పేరుతో రిసార్ట్ ను ఏర్పాటు చేశారు. ఏ ఫిర్యాదుతో ప్రకృతి రిసార్ట్ ను కూల్చివేశారు అదే ప్రాంతంలో ఫామ్ విండ్స్ పేరుతో రిసార్ట్ ఏర్పాటు చేశారు. చుట్టూరా గోడలు కట్టి గోడల మీద ఆకులు కప్పి తాత్కాలికంగా నిర్మించామంటూ సీన్ క్రియేట్ చేశారు. వీకెండ్ వచ్చిందంటే ఈ రిసార్ట్ లో విందులు వినోదాలు సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. హైడ్రాధికారులు ఇప్పటికైనా స్పందించి చెరువులో నిర్మాణం చేపట్టిన రిసార్ట్ పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రెనోవా హాస్పిటల్లో కోరి రోబోటిక్ సర్జికల్ సిస్టం

**-ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే తలసాని**



హైదరాబాద్,మనంన్యూస్:మిడ్ లెవల్ హాస్పిటల్స్ విభాగంలో మొట్టమొదటిసారి కోరి రోబోటిక్ సర్జికల్ సిస్టం సేవలను ప్రారంభించినట్లు సనత్ నగర్ డివిజనులోని రెనోవా హాస్పిటల్ వారు వెల్లడించారు.అందుకు సంబంధించిన ప్రారంభోత్సవాన్ని సోమవారం నిర్వహించారు.ఈ ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫౌండర్ అండ్ సీఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డితో కలిసి లాంఛనంగా సిస్టంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలిసారిగా మిడ్ లెవల్ హాస్పిటల్లో కోరి రోబోటిక్ సిస్టంను సనత్ నగర్ లోని రెనోవా హాస్పిటల్స్ లో ప్రారంభించడం నిజంగా గర్వకారణం అన్నారు.ఆధునిక సాంకేతికతను,అధునాతన వైద్య సేవలను ప్రాంతవాసులకు చేరువ చేస్తున్నందుకు నిర్వాహకులకు అభినందించారు.పెట్టుబడిని రాబట్టుకోవడంలో కాకుండా ప్రజాసేవపై ఎక్కువ దృష్టి పెట్టే సంస్థల్లో రెనోవా గ్రూప్ ఒకటని ప్రశంసించారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.అనంతరం రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫౌండర్ అండ్ సీఈఓ శ్రీ శ్రీధర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ ప్రాంతం,ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ ఆరోగ్య సంరక్షణలో అత్యుత్తమ సేవలను అందించడమే రెనోవా గ్రూప్ లక్ష్యం అని ప్రకటించారు.లక్ష్యాన్ని కొనసాగించడానికి తమ అన్ని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులలో రోబోటిక్ సేవలను ఆవిష్కరిస్తున్నామని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు.అద్భుతమైన వైద్య బృందం, అధునాతన సాంకేతికతతో తమ రోగి సంరక్షణ సేవలు ప్రపంచంలోని అత్యుత్తమ సేవలకు ధీటుగా ఉన్నాయని విశ్వసిస్తున్నామని ప్రకటించారు.అనంతరం హాస్పిటల్ష్ చీఫ్ అర్థోపెడిక్ అండ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ విభాగం హెచ్ఓడీ,సర్జన్ డాక్టర్ రాధాకృష్ణ రావు సాగి మాట్లాడుతూ సనత్ నగర్ లోని తమ హాస్పిటల్లో నిపుణులైన వైద్యులు అత్యుత్తమ సేవలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు.మిడ్ లెవల్ హాస్పిటల్స్ లో తొలిసారి కోరి రోబోటిక్ సర్జికల్ సిస్టం తీసుకురావడం తమకెంతో గర్వకారణమని అభివర్ణించారు.జాయింట్ రీప్లేస్మెంట్ కు సంబంధించి ఎలాంటి క్లిష్టమైన ఆపరేషన్ అయినా ఇది చేయగలదని కుండ బద్దలు కొట్టారు.అర్థోపెడిక్స్ సమస్యలతో వచ్చే రోగులు పూర్తి స్వస్థతతో,నమ్మకంతో ఇంటికి తిరిగి వెళ్లవచ్చని హామీనిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా బాలానగర్ ఏసీపీ పింగిలి నరేశ్ రెడ్డి,సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి,సనత్ నగర్ సీఐ కె.శ్రీనివాసులు,ఎస్ఐ అబ్దుల్,బిజెపి సీనియర్ నాయకుడు లింగంపల్లి నర్సింగ రావు,ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ పి.నీలిమ,డాక్టర్ రాజేష్ బొల్లం హాజరయ్యారు.రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఓఓ రవీంద్రనాథ్ గరగ,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా జహీర్ అహ్మద్,సెంటర్ హెడ్ సాయిబాబా,వైద్యులు, పారామెడికల్ సిబ్బంది,అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# గీతా నగర్లో 'మూడో కన్ను'

**నూతన సీసీ కెమెరాల ప్రారంభం**
**హాజరైన ఏసీపీ నరేష్ రెడ్డి, కార్పొరేటర్ రవీందర్**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : బాలానగర్ డివిజన్ పరిధిలోని గీతా నగర్ కాలనీలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు ఏర్పాటు చేసిన నూతన సీసీ కెమెరాలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బాలానగర్ జోన్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి,



డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, సీఐ టి. నరసింహ రాజు హాజరై కెమెరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాలనీలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, నిరంతర నిఘా కోసం ఈ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. కాళిదాస్, సభ్యులు వై. శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సత్యం, శ్రీనివాస్ రెడ్డి, కె. దుర్గా రావు, త్రికోటేశ్వర్ రావు, అవినాష్, బాలరాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా వార్డుల విభజన

**పేరు ఒకటి.. పరిధి మరొకటి..**

**హద్దులపై స్పష్టత కరవు.. మ్యాపులు లేవు**

**గడువు పెంచాలని జోనల్ కమిషనర్కు వినతి**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన ప్రక్రియ గందరగోళంగా తయారైంది. క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా, ప్రజలను అయోమయానికి గురిచేసేలా అధికారుల తీరు ఉందని వివేకానంద నగర్ డివిజన్ (122) కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కూకట్పల్లి జోనల్ కమిషనర్కు ఆమె వినతిపత్రం సమర్పించారు. కేవలం 15 రోజుల్లోనే 20 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేసి, 300 డివిజన్లను ఖరారు చేయడం, అభ్యంతరాలకు కేవలం 7 రోజులే గడువివ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వార్డుల స్వరూపాన్ని తెలిపే మ్యాపులు గానీ, కాలనీల వారీగా ఇంటి నంబర్ల వివరాలు గానీ వెల్లడించకుండానే నోటిఫికేషన్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి సర్కిల్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆరు డివిజన్లలో మూడింటి పేర్లు తప్పుల తడకగా ఉన్నాయని ఆమె ఎత్తిచూపారు. డివిజన్ నంబర్ 248కు 'కమల ప్రసాద్ నగర్' అని పేరు పెట్టారని, కానీ ఆ బౌండరీలో అసలు ఆ కాలనీనే లేదని, అలాగే డివిజన్ నంబర్ 244లో 'భాగ్యనగర్', 243లో 'హైదర్ నగర్' లేకపోయినా ఆ పేర్లే పెట్టారని అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ఇక డివిజన్ నంబర్ 247 (వివేకానంద నగర్) సరిహద్దుల్లో కూకట్పల్లి నియోజకవర్గానికి సంబంధించిన ఇంటి నంబర్లను చేర్చి గందరగోళం సృష్టించారన్నారు. ఒకే కాలనీని మూడు ముక్కలు చేసి వేర్వేరు డివిజన్లలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అర్థమయ్యేలా వార్డు కార్యాలయాల్లో స్పష్టమైన మ్యాపులు, ఇంటి నంబర్లతో కూడిన వివరాలను ప్రదర్శించాలని, అభ్యంతరాల స్వీకరణ గడువును మరో 10 నుంచి 15 రోజులు పొడిగించాలని కార్పొరేటర్ డిమాండ్ చేశారు.



## భక్తిశ్రద్ధలతో ఇరుముడి

**శబరిమలకు పయనమైన మల్లంపేట నేతలు**

**శుభాకాంక్షలు తెలిపిన హన్మంత్ రెడ్డి**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మల్లంపేటలో సోమవారం అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. మల్లంపేట్ యూత్ కాంగ్రెస్ నాయకుడు హరివర్ధన్, సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి 41 రోజుల పాటు నిష్ఠగా మండల దీక్షను పూర్తి చేసుకొని శబరిమల యాత్రకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇరుముడి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఇరుముడి కట్టుకొని శబరిమల సన్నిధానానికి బయలుదేరుతున్న స్వాములకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. యాత్ర జయప్రదంగా ముగించుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి పద్మారావు , సీనియర్ నాయకులు శమీర్పేట్ ప్రకాష్ రావు, గురువా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ భూమి' ముద్ర తొలగించండి

**మహాదేవపురం భూ సమస్యపై కలెక్టర్కు వినతి**

**హైకోర్టు తీర్పు ఉన్నా తప్పని ఇబ్బందులు**

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో బాధితుల మొర**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని మహాదేవపురం కాలనీ భూ సమస్యను తక్షణం పరిష్కరించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోమవారం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 329/2 నుంచి 329/10 వరకు ఉన్న సుమారు 130 ఎకరాల పట్టా భూమిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, 2016 నుంచి రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా చూపించడంపై అసోసియేషన్ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమిలో 1975లోనే శాలివాహన బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహాదేవపురం కాలనీ లేఅవుట్ వేసి, అప్పటి గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా ఆమోదం పొందారని గుర్తుచేశారు.1967 నుంచే రెవెన్యూ పహనీలు, ఇతర పత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం దీనిని ప్రభుత్వ భూమిగా పేర్కొనడంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కూన శ్రీశైలం గౌడ్ కలెక్టర్కు వివరించారు. ఇప్పటికే పలువురు ప్లాట్ యజమానులు హైకోర్టును ఆశ్రయించి, తమకు అనుకూలంగా తీర్పులు పొందుతున్నారని, రిజిస్ట్రేషన్లకు, నిర్మాణ అనుమతులకు న్యాయస్థానం ఆదేశాలు ఇస్తోందని తెలిపారు. అయితే ప్రతి చిన్న పనికీ, ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా కోర్టును ఆశ్రయించాల్సి రావడం వల్ల విపరీతమైన సమయం, డబ్బు వృథా అవుతోందని, సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. న్యాయస్థానం తీర్పులను పరిగణనలోకి తీసుకొని, ఈ 130 ఎకరాల భూమిపై ఉన్న వివాదాన్ని పూర్తిగా తొలగించి, సాధారణ పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు, అనుమతులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు షాపూర్ నగర్లో కాలనీవాసులు శ్రీశైలం గౌడ్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరెడ్డి, ప్రసాద్ దుగ్గాల, రామచంద్రారెడ్డి, రంగారావు, జగదీశ్వర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భిక్ష

**హాజరైన కార్పొరేటర్ శేషగిరి**

**గిరిధర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : న్యూ లాల్ బహదూర్ నగర్లోని హనుమాన్ దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి భిక్ష కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. స్థానికుడు గిరిధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకుడు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరయ్యారు. అయ్యప్ప స్వాములకు భక్తిశ్రద్ధలతో భిక్ష అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రావుల పృథ్వీ, బసవరాజ్ స్వామి, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## ఆరు గ్రామాలు.. ఆరు డివిజన్లు!

**దుండిగల్లో మూడు డివిజన్లనే ప్రతిపాదించడంపై ఆగ్రహం**

**'బౌరంపేట'ను 'భ్రమరాంబపేట'గా మార్చాల్సిందే**

**డిప్యూటీ కమిషనర్కు బీజేపీ శ్రేణుల వినతి**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : అరకొర సౌకర్యాలతో సతమతమవుతున్న దుండిగల్ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేసే క్రమంలో అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నేతలు మండిపడ్డారు. మున్సిపాలిటీ పరిధిలో కేవలం మూడు డివిజన్లను మాత్రమే ప్రతిపాదించడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తూ సోమవారం దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. అధికారులు కాంగ్రెస్ నాయకుల కనుసన్నల్లో, ఎంఐఎం పార్టీకి లబ్ధి చేకూర్చేలా అశాస్త్రీయంగా డివిజన్ల విభజన చేస్తున్నారని ఆరోపించారు. పక్కనే ఉన్న కొంపల్లిలో రెండు గ్రామాలకు రెండు డివిజన్లు, నిజాంపేటలో మూడు గ్రామాలకు నాలుగు డివిజన్లు కేటాయించినప్పుడు, విశాలమైన దుండిగల్ మున్సిపాలిటీకి కేవలం మూడు డివిజన్లు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు.పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న కాలనీలను దృష్టిలో ఉంచుకొని పరిపాలనా సౌలభ్యం కోసం పాత ఆరు రెవెన్యూ గ్రామ పంచాయతీలైన దుండిగల్, బౌరంపేట్, బహదూర్ పల్లి, డి.పోచంపల్లి, గాగిలాపూర్, మల్లంపేట్లను ఆరు వేర్వేరు డివిజన్లుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో బౌరంపేట్ డివిజన్ పేరు మార్పుపైనా బీజేపీ కీలక ప్రతిపాదన చేసింది. ప్రసిద్ధ భ్రమరాంబ దేవాలయం ఉన్న ఆ ప్రాంతాన్ని పూర్వం భ్రమరాంబపేటగా పిలిచేవారని, కాలక్రమేణా అది బౌరంపేట్గా మారిందని గుర్తుచేశారు. ఇప్పుడు పేరు మార్చుకునే అవకాశం ఉన్నందున, తిరిగి 'భ్రమరాంబపేట'గా నామకరణం చేసి చారిత్రక ఔన్నత్యాన్ని కాపాడాలని కోరారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా డివిజన్ల విభజన జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విగ్నేశ్వర చారి, నాయకులు కొమ్ము మంగమ్మ, డి. శ్యామ్ రావ్, గోనె మల్లారెడ్డి, డి. ప్రభాకర్ రెడ్డి, తురాయి భానుగౌడ్, ఎంబరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషిచేస్తున్నాం: కార్పొరేటర్



సికింద్రాబాద్, 15డిసెంబర్ (మనం న్యూస్) ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తెలిపారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ లో ఉన్న పెద్ద చెరువును ఎంటమాలజీ సిబ్బందితో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. చెరువులో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి దోమల బెడద ఎక్కువైందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ ఎంటమాలజీ సిబ్బందితో పరిశీలించి గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించాలని ఎంటమాలజీ ఎస్ ఈ మాధవరెడ్డికి ఫోన్ లో ఆదేశించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ సూపర్వైజర్ నరసింహ, బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, దాసరి కర్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గోకుల్ ప్లాట్స్లో 'కోటి' పనులు

**రూ. 1.45 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం**

**క్షేత్రస్థాయిలో పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ**

**నాణ్యతలో రాజీపడొద్దని అధికారులకు ఆదేశం**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కాలనీలో రూ. 1 కోటి 45 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్లు, వరద నీటి కాలువ నిర్మాణ పనులను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. సోమవారం కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్లతో కలిసి ఆయన పనుల తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, పెండింగ్లో ఉన్న వరద నీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీపడొద్దని, ప్రజలకు సుఖవంతమైన రవాణా సౌకర్యం కల్పించేలా రోడ్ల నిర్మాణం ఉండాలని సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ శ్రీదేవి, నాయకులు బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, సంజీవ రెడ్డి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమమే ఆకర్షణ.. కాంగ్రెస్ గూటికి వంద మంది

**గాయత్రి నగర్లో బండి రమేష్ సమక్షంలో భారీగా చేరికలు**

**ప్రజాపాలన నచ్చే పార్టీలోకి వస్తున్నారని వెల్లడి**

**కూకట్పల్లిలో జెండా ఎగురవేస్తామని ధీమా**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. సోమవారం అల్లాపూర్ పరిధిలో కొత్తగా ఏర్పాటవుతున్న గాయత్రి నగర్ డివిజన్ (254)లో సీనియర్ నాయకుడు దేవరకంటి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ చేరికల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇతర పార్టీలకు చెందిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, రూ. 10 లక్షల ఆరోగ్యశ్రీ వంటి పథకాలు పేదలకు కొండంత అండగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తోందని గుర్తుచేశారు. త్వరలోనే అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కూకట్పల్లిలో పాతవాటితో పాటు కొత్తగా ఏర్పాటవుతున్న 15 డివిజన్లలోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, మెరుగైన వైద్యం, రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, నాయకులు నరసింహ యాదవ్, విఠల్ రెడ్డి, కనకయ్య, రేష్మ, రవి ముదిరాజ్, సుంకన్న, రంగారావు, జమీర్, రఘుపతి రెడ్డి, సప్పిడి భాస్కర్, అహమ్మద్, పల్లపు వేణు తదితరులు పాల్గొన్నారు.

# విష్ణు సాగర్కు రూ. 2 లక్షల సాయం

**సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే**

**బాలానగర్ వాసికి ఆర్థిక చేయూత**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 2 లక్షల చెక్కును కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం పంపిణీ చేశారు. బాలానగర్ డివిజన్కు చెందిన గడ్డపార విష్ణు సాగర్ వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి ఈ సాయం మంజూరైంది. కుత్బుల్లాపూర్లోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఈ చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తోందని, అర్హులైన బాధితులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ బాసటగా ఉంటుందని ఈ సందర్భంగా కృష్ణారావు పేర్కొన్నారు.

# మధు యాష్కీ గౌడ్కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల



రంగారెడ్డి డిసెంబర్ 15 (మనం న్యూస్) క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ (టీపీసీసీ), మాజీ పార్లమెంట్ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి, మధు యాష్కీ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా హయత్ నగర్ లోని వారి నివాసం కి వెళ్ళి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధు యాష్కీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలి అని ప్రజా సేవలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా పెంటయ్య జన్మదినం

**సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో వేడుకలు**

**కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నేత**

కేపీహెచ్బీ కాలనీ,మనం న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కర్క పెంటయ్య జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. భరత్ నగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమంలో పెంటయ్యను ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు మానిక్ రెడ్డి ఆయనకు శాలువా కప్పి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే వేదికపై అసోసియేషన్ సభ్యుడు వెంకట్రావు పుట్టినరోజు వేడుకలను కూడా నిర్వహించారు. అనంతరం సభ్యులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, సీనియర్ సిటిజన్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వర్ రావు, కోశాధికారి ప్రసాద్, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు కర్క నాగరాజు, సలహాదారులు చిన్నకేశవులు, కర్క డాకయ్య, భిక్షపతి, అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ అధ్యక్షుడు కర్క నిఖిల్, జెల్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ విభజన.. అశాస్త్రీయం

**మంత్రి, మేయర్, కమిషనర్కు ఫిర్యాదు**

**పునఃపరిశీలించాలని కార్పొరేటర్ మంజుల డిమాండ్**





శేరిలింగంపల్లి, మనం న్యూస్ : చందానగర్ డివిజన్ విభజన ప్రక్రియలో అనేక లోపాలున్నాయని, ఇది పూర్తిగా అశాస్త్రీయంగా జరిగిందని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ఆమె సోమవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ కర్ణన్ను కలిసి అధికారికంగా ఫిర్యాదు చేశారు. డివిజన్ భౌగోళిక పరిస్థితులు, విస్తీర్ణం, ప్రజల అవసరాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఆమె ఆరోపించారు. ఈ అస్తవ్యస్త విభజన వల్ల పరిపాలనా పరంగా గందరగోళం ఏర్పడటమే కాకుండా, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తక్షణమే వార్డుల విభజన ప్రక్రియను పునఃపరిశీలించి, లోపాలను సరిదిద్దాలని, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా పారదర్శకంగా మార్పులు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# విభజనలో శాస్త్రీయత ఏది?

**మ్యాపులు ఇవ్వకుండానే అభిప్రాయ సేకరణా?**
**వార్డుల విభజనపై మాధవరం కాంతారావు ధ్వజం**
**మూసాపేట్ డీసీకి వినతిపత్రం అందజేత**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిలో వార్డుల పునర్విభజన ప్రక్రియలో ప్రభుత్వం కనీస శాస్త్రీయత పాటించలేదని, పరిపాలనా సౌలభ్యాన్ని గాలికి వదిలేసిందని జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇన్చార్జి మాధవరం కాంతారావు మండిపడ్డారు. మహానగర పరిధిని 300 వార్డులుగా విభజించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ సోమవారం పార్టీ నాయకులతో కలిసి మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ.. ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దుల మధ్య సమన్వయం లేకుండానే విభజన ప్రక్రియ చేపట్టారని ఆరోపించారు. ఉన్న వార్డును రెండుగా చీల్చినప్పుడు, ఏఏ కాలనీలను ఎటువైపు కలిపారనే విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. ప్రాథమిక వివరాల పేరుతో కేవలం గణాంకాలు విడుదల చేశారని, వార్డుల సరిహద్దులను చూపే మ్యాపులను ప్రకటించకుండా ప్రజాభిప్రాయ సేకరణ ఎలా జరుపుతారని అధికారులను నిలదీశారు. ఎవరి అభిప్రాయం తీసుకోకుండానే ప్రభుత్వం ఏకపక్షంగా డివిజన్లను ఏర్పాటు చేసిందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థమయ్యేలా మ్యాపులు విడుదల చేయాలని, ఏ ప్రాతిపదికన డీలిమిటేషన్ చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అశాస్త్రీయ విభజన వల్ల భవిష్యత్తులో ప్రజలు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రావు , శ్రీకర్ రావు, కంచి మహేందర్, పులి గోపి, వినోద్ గౌడ్, ప్రేమ్, నాగరాజు, రామ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో ముందుండాలి

**కొత్త సర్పంచులకు మాజీ ఎమ్మెల్యే పిలుపు**
**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

షాద్ నగర్, డిసెంబర్ 15:(మనం న్యూస్) కొత్తగాగెలిచిన సర్పంచులకు ప్రభుత్వ పరంగా అధికార పార్టీ పరంగా అండగా నిలబడతామని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిను కలిసిన కొందుర్గు మండలం వెంకిర్యాల సర్పంచ్ యాదమ్మ మరియు ఆగిరాల సర్పంచ్, శేఖర్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకొని మాజీ ఎమ్మెల్యేను సన్మానించారు. సోమవారం శంషాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో కలిసిన వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అనొతరం ఎన్నికైన సర్పంచ్ లు సన్మానించిన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి..ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణరెడ్డి, గోవర్ధన్ , జంగయ్య రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# సుచిత్ర కాదు.. కుత్బుల్లాపూరే!

**డివిజన్ల పేర్ల మార్పుపై డీసీకి వినతి**
**286కు చారిత్రక నామం పెట్టాలని డిమాండ్**
**అభ్యంతరాలపై స్పందించిన స్థానికులు**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో వార్డుల పునర్విభజన ప్రక్రియలో భాగంగా వెలువడిన ముసాయిదా నోటిఫికేషన్పై స్థానికుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. చారిత్రక ప్రాధాన్యత కలిగిన కుత్బుల్లాపూర్ పేరును కాదని, సంబంధం లేని పేర్లతో డివిజన్లను ప్రకటించడంపై స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నరసింహను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా డివిజన్ నంబర్ 284, 286 పేర్ల ఖరారులో జరిగిన లోపాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.కుత్బుల్లాపూర్ అనేది ఎంతో చరిత్ర కలిగిన పురాతన గ్రామమని, అదే పేరుతో అసెంబ్లీ నియోజకవర్గం కూడా కొనసాగుతున్న విషయాన్ని ప్రతినిధులు గుర్తుచేశారు. వాస్తవానికి కుత్బుల్లాపూర్ గ్రామానికి సంబంధించిన ప్రధాన భౌగోళిక ప్రాంతం, అత్యధిక ఓటర్లు ప్రస్తుతం ప్రతిపాదించిన డివిజన్ నంబర్ 286 పరిధిలోనే ఉన్నారు. అయితే అధికారులు దీనిని విస్మరించి ఆ డివిజన్కు 'సుచిత్ర' అని నామకరణం చేయడం సరికాదని మండిపడ్డారు. తమ సంప్రదాయ గ్రామ గుర్తింపును వదిలి సుచిత్ర పేరుతో పిలిపించుకోవడాన్ని గ్రామస్థులు ఏమాత్రం అంగీకరించబోరని స్పష్టం చేశారు.ప్రజల మనోభావాలను, చారిత్రక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని డివిజన్ నంబర్ 286ను 'కుత్బుల్లాపూర్ డివిజన్'గా మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే డివిజన్ నంబర్ 284కు అక్కడి కాలనీల ప్రాతిపదికన, స్థానిక సంక్షేమ సంఘాలతో చర్చించి సరైన పేరు పెట్టాలని సూచించారు. తుది నోటిఫికేషన్లో ఈ సవరణలు చేయకపోతే ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, వడ్ల లక్ష్మణ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మౌలిక వసతులే మా ధ్యేయం

**భూదేవి హిల్స్ డ్రైనేజీ సమస్యపై వినతి**
**ఎమ్మెల్యే వివేకానంద్కు కాలనీవాసుల మొర**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ స్పష్టం చేశారు. జగద్గిరిగుట్ట డివిజన్ (126) పరిధిలోని భూదేవి హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సోమవారం కుత్బుల్లాపూర్లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఆయనను కలిశారు. ప్రధానంగా భూదేవి హిల్స్ ఏ-బ్లాక్ వద్ద నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్య తీవ్రతను వివరించి, తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గత పన్నెండేళ్లలో జగద్గిరిగుట్టతో పాటు నియోజకవర్గవ్యాప్తంగా కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న మిగిలిన సమస్యలను కూడా గుర్తించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు త్రివేణి, సంక్షేమ సంఘం సభ్యులు అరుణ్ రెడ్డి, కనకరాజు, ఆస్మా, మహేశ్వరి, అక్బర్, అనిత, అనుమమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# గోకుల్ ప్లాట్స్లో 'నంది వెలుగు'

**నూతన కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభం**
**హాజరైన పీఏసీ చైర్మన్ గాంధీ**

కేపీహెచ్బీ కాలనీ ,మనం న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్లో నూతనంగా ఏర్పాటు చేసిన 'నంది వెలుగు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ బ్యాంక్'ను సోమవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్లతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బ్యాంకు సేవలను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, సాంబయ్య, సంజీవ రెడ్డి, చౌదరి, నాగభూషణం, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.




# కన్హా సేవలు బేషూ

**శాంతి వనం కలియతిరిగిన చంద్రబాబు**
**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**

షాద్ నగర్, డిసెంబర్ 15:(మనం న్యూస్) దేశంలోనే కన్హా శాంతివనం ప్రత్యేకతను చాటుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు సోమవారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగుర్లోని కన్హా శాంతివనం ను సందర్శించి కలియతిరి గారు. కంగా శాంతివనం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును హార్ట్ ఫుల్ నెస్ గ్లోబల్ అధ్యక్షులు పద్మభూషణ్ అవార్డు గ్రహీత కమలేష్ డి పటేలు స్వాగతం పలికారు. అనంతరం శాంతి వనంలో అందజేస్తున్న సేవలను ముఖ్యమంత్రికి వివరించారు. హార్ట్ ఫుల్ నెస్ సెంటర్ ద్వారా అందజేస్తున్న సేవలను చంద్రబాబు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు. తర్వాత హెలికాప్టర్ ద్వారా చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ తరలివెళ్లారు



# సర్దార్ నగర్లో.. సర్దార్ విగ్రహం

**75వ వర్ధంతి సందర్భంగా ఆవిష్కరణ**
**హాజరైన కార్పొరేటర్ మహేందర్**
**జీడిగంటి కార్తీక్ ఆధ్వర్యంలో వేడుక**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్: భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 75వ వర్ధంతిని పురస్కరించుకొని సర్దార్ పటేల్ నగర్లో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు జీడిగంటి కార్తీక్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పటేల్ నూతన విగ్రహాన్ని మూసాపేట్ కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. దేశ సమగ్రత కోసం పటేల్ చేసిన సేవలను, ఆయన తెగువను ఈ సందర్భంగా కొనియాడారు. భవిష్యత్ తరాలకు పటేల్ స్ఫూర్తిని అందించేలా కాలనీలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రవణ్ కుమార్, తూము శైలేష్, రాచమల్ల శేఖర్ గౌడ్, సునీల్ యాదవ్, కాలనీ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.







## కనుల పండువగా 'గీతాంజలి' వార్షికోత్సవం

**ఆలోచింపజేసిన సాంస్కృతిక రూపకాలు**
**ఆకట్టుకున్న 'ఆపరేషన్ సిందూర్' ప్రదర్శన**
**హాజరైన డీఎస్పీ శ్రీనివాసరావు, దిల్ రమేష్**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : వివి నగర్లోని గీతాంజలి ఒలింపియాడ్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన వైవిధ్యమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా దేశభక్తిని చాటేలా, సైనికుల త్యాగాలను స్మరిస్తూ చిన్నారులు చేసిన 'ఆపరేషన్ సిందూర్' ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే సమాజంలో మారుతున్న విలువలపై 'కలియుగం', యుద్ధం వల్ల కలిగే విధ్వంసాన్ని వివరిస్తూ శాంతి ఆవశ్యకతను చాటిన 'వార్-2' ఇతివృత్తాలు ఆలోచింపజేశాయి. తల్లిదండ్రుల గొప్పతనాన్ని, పిల్లల ఎదుగుదలలో వారి త్యాగాలను కళ్లకు కట్టినట్టు చూపించిన తీరు సభికులను మంత్రముగ్ధులను చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన డీఎస్పీ కె. శ్రీనివాసరావు, దిల్ రమేష్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఇలాంటి వేదికలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర వికాసానికి, వారి విద్యా ప్రయాణాన్ని తల్లిదండ్రులు సమీక్షించుకోవడానికి వార్షికోత్సవాలు మంచి వేదికలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఖురాతుల్ అయెన్ సయ్యదా మాట్లాడుతూ.. కేవలం చదువులోనే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందిస్తున్నట్లు తెలిపారు. తమ పిల్లల ప్రదర్శనలను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## పుణె సమరానికి జేఎన్టీయూ జట్టు

**ముగిసిన ఆల్ ఇండియా బేస్బాల్ ఎంపికలు**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం వేదికగా ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పురుషుల బేస్బాల్ జట్టు ఎంపిక ప్రక్రియ సోమవారం ముగిసింది. వర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నల్లగొండ అశోక్ పర్యవేక్షణలో ఈ సెలక్షన్ ట్రయల్స్ ఉత్సాహంగా జరిగాయి. వివిధ కళాశాలల నుంచి వచ్చిన క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి తుది జట్టును ఎంపిక చేశారు. ఈ ఎంపికలకు చీఫ్ సెలెక్టర్గా జి. శ్యాం కుమార్ వ్యవహరించారు.ఎంపికైన క్రీడాకారులు జనవరి 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు పుణెలోని సావిత్రిబాయి పూలే యూనివర్సిటీలో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్ షిప్లో జేఎన్టీయూ తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని ప్రొఫెసర్ దిలీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ కాలేజీ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ తోట మోహన్ రావు, వివిధ కళాశాలల పీడీలు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# హైడ్రా స్థలంలో.. వాకింగ్ ట్రాక్!

**ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్కు వినతి**
**పునరాక్రమణకు అడ్డుకట్ట వేయాలని సూచన**
**బాచుపల్లి, గాజులరామారం భూములపై ఫిర్యాదు**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమిని ప్రజావసరాలకు వినియోగించాలని, తద్వారా ఆక్రమణలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆకుల సతీష్ కోరారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన 'ప్రజావాణి' కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ.. నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీలోని సర్వే నంబర్ 191లో గల 10 ఎకరాల ప్రభుత్వ భూమిని డిసెంబర్ 11న హైడ్రా అధికారులు స్వాధీనం చేసుకున్నారని గుర్తుచేశారు. గతంలో తాము కలెక్టర్, ఎమ్మార్వోలకు చేసిన ఫిర్యాదుల ఫలితంగానే అప్పటి ఎమ్మార్వో పూల్ సింగ్ నివేదిక ఆధారంగా ఈ చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం ఫెన్సింగ్ వేసినంత మాత్రాన భూమికి రక్షణ ఉండదని, భవిష్యత్తులో అది మళ్లీ ఆక్రమణల పాలయ్యే ప్రమాదం ఉందన్నారు.అందువల్ల ఆ 10 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ను ఆనుకొని వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీనివల్ల ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం దొరుకుతుందని, నిత్యం ప్రజా వినియోగంలో ఉండటం వల్ల కబ్జాదారుల కన్ను పడకుండా ఉంటుందని వివరించారు. కేవలం రెవెన్యూ అధికారులకు బాధ్యత వదిలేయకుండా, ప్రజావసరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని కోరారు. అలాగే బాచుపల్లి సర్వే నంబర్ 454లో ఆకృతి కన్స్ట్రక్షన్ ఆక్రమణలను తొలగించాలని, గాజులరామారంలో సర్వే నంబర్ 328 పత్రాలు చూపిస్తూ సర్వే నంబర్ 329లోని ప్రభుత్వ భూమిని, నాలాను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాచుపల్లిలోని సర్వే నంబర్లు 80, 82, 83, 84, 90, 91, 95లో జరుగుతున్న భూ ఆక్రమణలపై కూడా విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందు, అరుణ్ రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై చెత్తేస్తే.. రోగాలే!

**స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాలీలో కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**
**తడి, పొడి చెత్తను వేరు చేయాలని సూచన**
**వెంకటపాపయ్య నగర్లో అవగాహన కార్యక్రమం**

కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : అపరిశుభ్రమైన పరిసరాలతో ప్రజారోగ్యం దెబ్బతింటుందని, రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవని అల్విన్ కాలనీ డివిజన్ (124) కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వెంకటపాపయ్య నగర్లో పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. రోడ్లపై చెత్త వేయడం వల్ల పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి, ఐస్వీకి వచ్చే స్వచ్ఛ ఆటోలకే ఇవ్వాలని సూచించారు.నాలాలు, చెరువులు, రోడ్లపై చెత్తను వేయడం ద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. పారిశుధ్యం, ఎంటమాలజీ, వైద్య శాఖల సిబ్బందికి ప్రజలు సహకరించాలని, వారి సూచనలు పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేసి డివిజన్ను ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి జనార్ధన్ రావు, నాగేశ్వరావు, దేవేందర్ రావు, జీవన్ రెడ్డి, జంగారెడ్డి, మహేందర్ రావు, ఎల్లయ్య, బాలాజీ, వెంకటరెడ్డి, రమేష్ సేటు, అశోక్ రావు, శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సడన్ బ్రేక్.. యువకుడి ప్రాణం తీసింది

**లులు మాల్ ఫ్లైఓవర్ విషాదం**
**సాఫ్ట్వేర్ విద్యార్థి మృతి.. మరొకరికి తీవ్రగాయాలు**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ :ఫ్లైఓవర్ ముందు వెళ్తున్న కారు సడన్ బ్రేక్ వేయడంతో జరిగిన ప్రమాదంలో ఓ సాఫ్ట్వేర్ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. కెపిహెచ్బి లులు మాల్ ఫ్లైఓవర్ సోమవారం అర్ధరాత్రి ఈ దుర్ఘటన జరిగింది. ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన షేక్ ఉమర్ ఫరూక్ (24) నగరంలో సాఫ్ట్వేర్ కోచింగ్ తీసుకుంటున్నాడు. తన స్నేహితుడు సుల్తాన్ బాషాతో కలిసి బైక్ వెళ్తుండగా.. ఫ్లైఓవర్ ముందున్న కారు ఒక్కసారిగా ఆగడంతో, దాని వెనుక ఉన్న కారు నెమ్మదించింది. దీంతో వేగంగా వచ్చిన వీరి బైక్ అదుపుతప్పి ఆ కారును వెనుక నుంచి ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఫరూక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, స్నేహితుడి పరిస్థితి విషమంగా ఉంది. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కెపిహెచ్బి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మెట్రో క్యాష్ అండ్ క్యారీ వద్దకు 'ఆర్టీఏ'

**వివరాలు వెల్లడించిన డిటిఓ రఘునందన్ గౌడ్**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : కూకట్పల్లి ఆర్టీఏ కార్యాలయ చిరునామా మారింది. గత రెండు దశాబ్దాలుగా కేపీహెచ్బీ 4వ ఫేజ్లో ఇటు వాహనదారులకు, అటు స్థానికులకు ట్రాఫిక్ పరంగా తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తున్న ఆర్టీఏ కూకట్పల్లి యూనిట్ కార్యాలయాన్ని ఎట్టకేలకు తరలించారు. సోమవారం నుంచి మెట్రో క్యాష్ అండ్ క్యారీ సమీపంలోని నూతన భవనంలో కార్యకలాపాలు ప్రారంభించారు. ఈ విషయాన్ని మేడ్చల్ మల్కాజిగిరి డిటిఓ ఎం. రఘునందన్ గౌడ్ అధికారికంగా వెల్లడించారు.ఈ సందర్భంగా రఘునందన్ గౌడ్ మాట్లాడుతూ.. పాత కార్యాలయం వద్ద ఇరుకైన రోడ్లు, వాహనాల రద్దీ కారణంగా గత 18 ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్న ఉద్దేశంతోనే కార్యాలయాన్ని మార్చినట్లు తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక పద్ధతిలో మెట్రో క్యాష్ అండ్ క్యారీ వద్ద ఏర్పాటు చేసిన ఆఫీసులో సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. వాహనదారులు, ప్రజలు ఇకపై ఆర్టీఏ సేవలకు ఇక్కడికే రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎంవీఐ శ్రీను బాబు, సిబ్బంది అన్నపూర్ణ, కళ్యాణ్, హర్ష, బి. ప్రభాకర్, పి. రవీందర్, టి. శ్రీనివాస్, సురేష్ కుమార్ యాదవ్, ఎస్. సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# సుచిత్ర పేరు వద్దు.. సరిహద్దులు మార్చాలి

**డీలిమిటేష్న అధికారులకు బీఆర్ఎస్ వినతి**
**కంపెనీ పేరుపై తీవ్ర అభ్యంతరం**
**షాపూర్ నగర్ పరిధి కుదించాలని డిమాండ్**




కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిలో చేపట్టిన వార్డుల పునర్విభజన డీలిమిటేషన్ లో దొర్లిన లోపాలను సవరించాలని, ప్రైవేటు కంపెనీల పేర్లను డివిజన్లకు పెట్టడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయాల్లో అధికారులను కలిసి అభ్యంతరాలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ప్రధానంగా సరిహద్దుల మార్పు, పేర్ల ఖరారుపై తమ అభ్యంతరాలను వెలుబుచ్చారు. గాజులరామారం 129వ డివిజన్ (సూరారం) పరిధిలో షాపూర్ నగర్, సూరారం డివిజన్ల విభజన అశాస్త్రీయంగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రతిపాదనను సవరించి, షాపూర్ నగర్ డివిజన్ను రాజీవ్ గాంధీ నగర్ వరకు మాత్రమే పరిమితం చేయాలని కోరారు. శివాలయ నగర్, వెంకటరామ్ నగర్, హనుమాన్ నగర్, వైష్ణవి నగర్, శ్రీరామ్ నగర్, శ్రీకృష్ణ నగర్ ప్రాంతాలను సూరారం డివిజన్లోనే కలపాలని డిమాండ్ చేశారు. అలాగే నర్సాపూర్ హైవే అవతల ఉన్న బస్తీలను సుభాష్ నగర్ డివిజన్లో విలీనం చేయాలని సూచించారు.మరోవైపు 132వ డివిజన్ (జీడిమెట్ల) విభజనలోనూ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. డివిజన్కు 'సుచిత్ర' అని పేరు పెట్టడాన్ని తప్పుబట్టారు. సుచిత్ర అనేది ఒక ఎలక్ట్రానిక్స్ కంపెనీ పేరు మాత్రమేనని, చారిత్రక ప్రాధాన్యత కలిగిన జీడిమెట్ల గ్రామం పేరును కాదని ప్రైవేటు కంపెనీ పేరు పెట్టడం తగదని మండిపడ్డారు. అలాగే జీడిమెట్ల పేరుతో ప్రతిపాదించిన డివిజన్ను 'పేట్ బషీరాబాద్ డివిజన్'గా మార్చాలని వినతిపత్రంలో కోరారు. ప్రజాభీష్టం మేరకు, చారిత్రక అంశాలను పరిగణనలోకి తీసుకొని తుది నోటిఫికేషన్ ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్రా అశోక్, నాయకులు కుంట సిద్ధిరాములు, సమ్మయ్య నేత, బలరాం, సత్యనారాయణ, ముకుంద రావు, రవి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



# కమలం గూటికి భూమండ్ల జీవన్

**రామచందర్ రావు సమక్షంలో బీజేపీలో చేరిక**
**మోదీ విధానాలు నచ్చే వచ్చానని వెల్లడి**
**బజరంగ్ దళ్ నేత నిర్ణయంపై హర్షం**

కేపీహెచ్బీ కానీ, మనం న్యూస్ : యువ నాయకుడు, బజరంగ్ దళ్ రాష్ట్ర మాజీ సహ సంయోజక్ భూమండ్ల జీవన్ భారతీయ జనతా పార్టీలో చేరారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ఆయనకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితుడనై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. యువత రాజకీయాల్లోకి వచ్చి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్న మోదీ పిలుపు తనకు స్ఫూర్తినిచ్చిందన్నారు.గత కొన్నేళ్లుగా బజరంగ్ దళ్ ద్వారా హిందూ ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నానని, ఇకపై బీజేపీ సిద్ధాంతాలను, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి సైనికుడిలా పనిచేస్తానని మాటిచ్చారు. యువ నాయకుడి చేరికతో పార్టీకి మరింత జోష్ వస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అసెంబ్లీ ఇన్చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, నియోజకవర్గ అధ్యక్షుడు, మహిళా మోర్చా, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే అక్రమాలపై విచారణ జరిపించండి

**టీపీసీసీ అధికార ప్రతినిధి**
**డా. సత్యం శ్రీరంగం ధ్వజం**

కుత్బుల్లాపూర్, మేజర్ న్యూస్: ఐడీపీఎల్ భూముల వ్యవహారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అక్రమాస్తులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గత పదేళ్లలో జరిగిన భూకబ్జాలు, అక్రమ కట్టడాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కవిత చేసిన ఆరోపణల్లో కొంత వాస్తవం ఉందని, ఐడీపీఎల్ భూములపై తక్షణం సర్వే నిర్వహించి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఐడీపీఎల్ భూముల తూర్పు వైపున ఉన్న ఇందిరానగర్ కాలనీలో గత 40 ఏళ్లుగా పేదలు, పాలమూరు వలస కూలీలు నివసిస్తున్నారని, వారి జోలికి వెళ్తే ఊరుకోబోమని స్పష్టం చేశారు. గతంలో ఎంపీగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి తన నిధులతో అక్కడ అభివృద్ధి పనులు ప్రారంభించారని, కానీ రాజకీయ దురుద్దేశంతో ఎమ్మెల్యే ఆ పనులను అడ్డుకున్నారని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం, అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణతో తెలంగాణ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంటే.. స్థానికంగా మాత్రం ఎమ్మెల్యే కబ్జాల పర్వం కొనసాగుతోందని మండిపడ్డారు. 2009లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉన్న ఆస్తులు, 2014 తర్వాత, ప్రస్తుతం ఉన్న ఆస్తుల వివరాలను పోల్చి చూస్తే వేల కోట్ల రూపాయల అవినీతి బయటపడుతుందన్నారు. పదేళ్ల కాలంలో వందల ఎకరాల భూములు, భవనాలు ఎలా వచ్చాయో నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో చెరువులు, నాలాలు, పార్కులు కబ్జాకు గురయ్యాయని, తాను కూడా ఇందులో బాధితుడినేనని సత్యం శ్రీరంగం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారి భరతం పట్టే సమయం ఆసన్నమైందని, తక్షణం విచారణ జరిపించి ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రథమ లక్ష్యం

**నివాసం వద్ద వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే వివేకానంద్**
**అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామని స్పష్టీకరణ**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ స్పష్టం చేశారు. సోమవారం జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్లోని తన నివాస కార్యాలయం వద్ద ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఉదయం నుంచే నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేను కలిశారు.తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై వినతిపత్రాలు సమర్పించగా, మరికొందరు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వానాలను అందజేశారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన వివేకానంద్, వారి వినతులను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# డ్రైనేజీ కష్టాలకు చెక్

**చింతల్ డివిజన్లో రఫీ పాదయాత్ర**
**జలమండలి అధికారులతో కలిసి పరిశీలన**
**కార్పొరేటర్ నిధులతో పనులు చేస్తామని హామీ**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : చింతల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సోమవారం మహ్మద్ రఫీ విస్తృత పర్యటన చేపట్టారు. ఎన్ఎల్బీ నగర్, రోడ మిస్త్రీ నగర్ 'ఏ' బ్లాక్, ఓల్ చింతల్ ప్రాంతాల్లో జలమండలి అధికారులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. గల్లీగల్లీ తిరుగుతూ సమస్య తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జలమండలి డీజీఎం వికాస్, మేనేజర్లు త్రిదేవ్, ఝాన్సీ, పూజితలకు స్థానికులు పడుతున్న ఇబ్బందులను వివరించారు.ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ ప్రత్యేక బడ్జెట్ నుంచి నిధులు కేటాయించేలా వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. నిధులు మంజూరు చేయించి, త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, మహిళలు, యువజన విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాస్త్రీయంగా వార్డుల విభజన

**సవరణలు కోరుతూ జోనల్ కమిషనర్కు వినతి**
**ప్రజా సౌకర్యమే ప్రామాణికం కావాలి**
**టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ సూచన**

కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల చేపట్టిన డివిజన్ల పునర్విభజన (డీలిమిటేషన్) శాస్త్రీయబద్ధంగా ఉండాలని, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మార్పులు చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ ఇన్ చార్జ్ బండి రమేష్ కోరారు. సోమవారం మూసాపేటలోని జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుత డీలిమిటేషన్ ముసాయిదాలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని సవరించాలని సూచించారు.ప్రభుత్వ సేవలు ప్రజలకు త్వరితగతిన అందేలా, భౌగోళికంగా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా వార్డుల రూపకల్పన జరగాలన్నారు. ఈ మేరకు పార్టీ తరఫున కొన్ని మార్పులను ప్రతిపాదిస్తూ కమిషనర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం, నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, ఏ-బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, లక్ష్మయ్య, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎండీ హుస్సేన్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ నిధులతో వసతుల కల్పన

**కేపీహెచ్బీ 5వ ఫేజ్లో అభివృద్ధి పనులు**

**బోర్వెల్, కమ్యూనిటీ హాల్ పనుల ప్రారంభం**

**హాజరైన బీజేపీ నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు**



కేపీహెచ్బీ, మనం న్యూస్ : మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కేటాయించిన ఎంపీ లాడ్స్ నిధులతో కేపీహెచ్బీ 5వ ఫేజ్ హెచ్ఐజీ కాలనీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కాలనీ పార్కులో నీటి సౌకర్యం కోసం బోర్వెల్, సంపు నిర్మాణం, అలాగే కమ్యూనిటీ హాల్ స్లాబ్ పునరుద్ధరణ పనులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు హాజరైన ఆయన.. అయ్యప్ప స్వామిని స్మరించుకొని కొబ్బరికాయ కొట్టి పనులను లాంఛనంగా మొదలుపెట్టారు.ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ.. కాలనీవాసుల కనీస అవసరాలను తీర్చేందుకే ఎంపీ నిధులను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. పార్కులు, కమ్యూనిటీ హాళ్లు ప్రజల ఐక్యతకు వేదికలని, వాటిని ఆధునీకరించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రజావసరాల కోసం నిధులు కేటాయించిన ఎంపీ ఈటెల రాజేందర్కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులతో కాలనీవాసులకు మెరుగైన వసతులు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఐజీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వికాస్, కార్యదర్శి డివిఎస్ రాజు, సలహాదారులు వివి రావు, జగన్ గురూజీ, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కన్ను.. గొలుసును పట్టిచ్చింది

**కేపీహెచ్బీలో పోగొట్టుకున్న బంగారం లభ్యం**

**సాంకేతికతతో జాడ తీసిన కానిస్టేబుల్**

**బాధితురాలికి అందజేసిన సీఐ**



కేపీహెచ్బీ కాలనీ,మనం న్యూస్ : సాంకేతిక పరిజ్ఞానాన్ని, సీసీ కెమెరాల నిఘాను సమర్థవంతంగా వినియోగిస్తూ పోలీసులు బాధితులకు అండగా నిలుస్తున్నారు. కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ పోగొట్టుకున్న బంగారు గొలుసును పోలీసులు అతి తక్కువ సమయంలో గుర్తించి తిరిగి ఆమెకు అందజేశారు. సర్దార్ పటేల్ నగర్కు చెందిన భార్గవి సోమవారం తన మెడలోని 1.5 తులాల బంగారు గొలుసును ప్రమాదవశాత్తు జారిపడి పోగొట్టుకున్నారు. ఆందోళనకు గురైన ఆమె వెంటనే కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణం స్పందించిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కానిస్టేబుల్ యాదయ్య ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలను నిశితంగా పరిశీలించి, గొలుసు పడిపోయిన ప్రదేశాన్ని గుర్తించారు. వెంటనే ఆ బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకొని, ఇన్స్పెక్టర్ సమక్షంలో బాధితురాలు భార్గవికి అందజేశారు. పోయిందనుకున్న బంగారం దొరకడంతో ఆమె ఆనందం వ్యక్తం చేస్తూ, సత్వరమే స్పందించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి, బాధితురాలికి న్యాయం చేసిన కానిస్టేబుల్ యాదయ్యను ఈ సందర్భంగా సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

# ‘ప్రజామోదం’తోనే విభజన

**సమస్యలు పరిష్కరించాకే ముందడుగు వేయాలి**

**మేయర్, కమిషనర్కు ప్రజాప్రతినిధుల వినతి**

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ స్పష్టీకరణ**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిలో ఇటీవల ప్రతిపాదించిన వార్డుల పునర్విభజన ముసాయిదాలో నెలకొన్న లోపాలను సవరించాలని, ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాకే తుది నిర్ణయం తీసుకోవాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్వీ కర్ణన్లను ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, దానం నాగేందర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, పలువురు కార్పొరేటర్లతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. కొత్త డివిజన్ల ఏర్పాటులో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.పరిపాలనా సౌలభ్యం కోసం నగరంలో డివిజన్ల సంఖ్యను 300కు పెంచడాన్ని స్వాగతిస్తున్నామని, ఇది ప్రజలకు సుపరిపాలన అందించేందుకు దోహదపడుతుందని గాంధీ పేర్కొన్నారు. అయితే క్షేత్రస్థాయిలో పలు డివిజన్ల సరిహద్దులు, కాలనీల విలీనం విషయంలో ప్రజల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కాలనీ వాసుల నుంచి వచ్చే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో డివిజన్ల రూపకల్పన చేయాలని సూచించారు. అశాస్త్రీయ విభజన వల్ల భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సామరస్యానికి ప్రతీక.. గ్యార్వి షరీఫ్

**ఘనంగా వేడుకల నిర్వహణ**

**ఫిరోజ్ దంపతులకు సత్కారం**

**హాజరైన బ్లాక్ అధ్యక్షుడు జయకుమార్**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : గ్యార్వి షరీఫ్ పండుగ మత సామరస్యానికి, సద్భావనకు నిలువుటద్దంలా నిలుస్తుందని కొల్లూరు 93వ బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్త పేర్కొన్నారు. బ్లాక్ పరిధిలోని 901లో నివాసముంటున్న సీనియర్ నాయకుడు, బ్లాక్ సభ్యుడు ఫిరోజ్ నివాసంలో ఏర్పాటు చేసిన గ్యార్వి షరీఫ్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం ఫిరోజ్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం జయకుమార్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం భారతీయ సంస్కృతికి గర్వకారణమన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే మన బలమని, ఇలాంటి వేడుకలు ప్రజల మధ్య సోదరభావాన్ని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ సభ్యుడు మల్లేష్, స్థానికులు పాల్గొన్నారు.

# ఫేస్-1, ఫేస్-2 కలిపేయాల్సిందే

**జోనల్ కమిషనర్కు రంగారావు వినతి**



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనలో భాగంగా ఆల్విన్ కాలనీని రెండుగా చీల్చడంపై స్థానికంగా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఆల్విన్ కాలనీ ఫేస్-1, ఫేస్-2 ప్రాంతాలను కలిపి ఒకే డివిజన్గా కొనసాగించాలని కంటెస్టెడ్ కార్పొరేటర్ బల్గూరి రంగారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక నేతలతో కలిసి కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల ప్రకటించిన డీలిమిటేషన్ ముసాయిదాలో ఆల్విన్ కాలనీని 246వ డివిజన్గా ఏర్పాటు చేసినప్పటికీ, ఫేస్-2ను అందులో ఉంచి, ఫేస్-1ను మాత్రం వేరే డివిజన్లో కలపడం సరికాదని రంగారావు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.ఒకే కాలనీని రెండు ముక్కలు చేయడం వల్ల పౌర సేవలు అందడంలో అసమానతలు తలెత్తుతాయని, అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని వివరించారు. ఫేస్-1, ఫేస్-2లను కలిపి ఉంచితేనే ప్రజలకు, అధికారులకు సౌకర్యవంతంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి, తుది నోటిఫికేషన్లో రెండు ఫేస్లను ఒకే డివిజన్ పరిధిలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు సంపత్ రెడ్డి, కృష్ణ గౌడ్, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ నగర్ కాదు.. బలహీన వర్గాల కాలనీ

**292 డివిజన్ పేరు మార్చాలని డిమాండ్**

**మెజారిటీ ప్రాంతాలు సూరారంలోనే**

**డీసీకి కాలనీవాసుల వినతి**



కుత్బుల్లాపూర్, మనం న్యూస్ : జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజనలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన 292 డివిజన్కు ‘సుభాష్ నగర్’ అని నామకరణం చేయడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ డివిజన్కు ‘సూరారం బలహీన వర్గాల కాలనీ ’గా పేరు పెట్టాలని కోరుతూ సోమవారం డిప్యూటీ కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. కాలనీవాసులు అంగడి మల్లేష్, అనిల్, అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.వాస్తవానికి 292 డివిజన్ పరిధిలో అసలు సుభాష్ నగర్ ప్రాంతమే లేదని, కేవలం పేరు మాత్రమే పెట్టారని వారు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ డివిజన్లో 75 శాతం జనాభా, ఓటర్లు సూరారం 60 గజాలు, 142 గజాలు, రాజీవ్ గృహకల్ప, సుందర్ నగర్, ముత్తయ్య నగర్, ఆనంద్ నగర్, రాజ్యలక్ష్మి నగర్ తదితర బస్తీలకు చెందినవారే ఉన్నారని వివరించారు. మెజారిటీ ప్రాంతాలు, ప్రజలు బలహీన వర్గాల కాలనీలకు చెందినవారు అయినందున, డివిజన్ పేరును కూడా ‘సూరారం వీకర్ సెక్షన్ కాలనీ’గా మార్చాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని తుది నోటిఫికేషన్లో మార్పులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మునిరాబాద్ను కిష్టాపూర్ డివిజన్లో కలపాలి




మేడ్చల్, డిసెంబర్ 15( మనం జిల్లా ప్రతినిధి): మునీరాబాద్ ను కిష్టాపూర్ డివిజన్ లో కలపాలని ముని రాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. బలరాం రెడ్డి , మునిరాబాద్ మాజీ వార్డ్ మెంబర్ ఏ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ జిహెచ్ఎంసి కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డికి అందజేసిన వినతిపత్రంలో కోరారు. గతంలో మండల పరిధిలో ఉన్న గ్రామాన్ని గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో కలపడం వల్ల ఏ సమస్యకైనా అధికారులను కలవడానికి చాలా ఇబ్బందిగా ఉండేదని తెలిపారు. ఈ గ్రామంలో ఉన్న ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని, ప్రస్తుతం మళ్లీ మునిరాబాద్ ను గుండ్ల పోచంపల్లి డివిజన్లోనే కలిపారని తెలిపారు. మునిరాబాద్ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కిష్టాపూర్ డివిజన్లో కలిపి పరిపాలన సులభతరం చేసి మా సమస్యలను పరిష్కరించడానికి దారి చూపాలని కోరారు. ఇది ప్రజలందరి అభిప్రాయం అని , పార్టీలకు అతీతంగా అందరి సమస్యల కోసం మునీరాబాద్ గ్రామాన్ని కిష్టాపూర్ డివిజన్లో కలపాలని కోరారు.